## "స్మృతి దివసము నాడు ఏదో ఒక విశేషతను స్వయంలో ధారణ చేసుకుని లోపాలను సమాప్తం చెయ్యాలి, భారతదేశంలో భారతదేశపు తండ్రి గుప్తవేషంలో వచ్చి ఉన్నారు అన్న సందేశాన్ని నలువైపుల స్పష్టంగా వ్యాపింపచెయ్యాలి"

చైతన్య దీపాలైన అందరికీ అభినందనలు, అభినందనలు, అభినందనలు. ప్రతి ఒక్క చైతన్య దీపము తమ తమ ప్రకాశంతో విశ్వాన్ని ప్రకాశింపజేస్తుంది. ఒక్కొక్క చైతన్య దీపము ఎంతో బాగా మెరుస్తూ ఉంది. ఇది చూసి, ఒక్కొక్క దీపాన్ని చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. వాహ్ దీపాలూ వాహ్! నిజమైన దీపావళిని చూడాలంటే ఈ చైతన్య దీపాల మధ్యకు వచ్చి చూడండి. బాప్‌దాదా కూడా ఒక్కొక్క దీపాన్ని చూసి సంతోషిస్తున్నారు. వాహ్! ఒక్కొక్క దీపమా వాహ్! ఎందుకంటే దీపాలైన మీరు బాబాకు అతి గారాల పిల్లలు. ఇంత పెద్ద విశ్వంలో నుండి కేవలం గారాల దీపాలైన మిమ్మల్ని చూసి బాబా సంతోషిస్తున్నారు మరియు హృదయంలో పాటను పాడుకుంటున్నారు. ప్రతి ఒక్క దీపము పరమాత్మకు ప్రియమైనవారు మరియు హృదయంలో ఇమిడేవారు. సత్యమైన దీపావళిని బాబా తమ సమ్ముఖంలో చూస్తున్నారు మరియు ఒక్కొక్క దీపం కోసం వాహ్ వాహ్ పాటను పాడుకుంటున్నారు. ప్రతి దీపానికి ఉన్న విశేషతను కూడా బాబా చూస్తున్నారు మరియు మీరైతే ఎలాగూ చూస్తూనే ఉంటారు. దీపాలైన మీ ద్వారా విశ్వం ప్రకాశిస్తుంది మరియు ప్రతి ఒక్క దీపము తన ప్రకాశంతో విశ్వానికి వెలుగుగా అవుతుంది. ప్రతి దీపము తన ప్రకాశంతో నలువైపులను ప్రకాశింపజేస్తుంది, ఈ కార్యాన్ని చాలా చక్కగా మనస్ఫూర్తిగా చేస్తున్నారు, బాప్‌దాదా ఈ రిజల్టును చూసి సంతోషిస్తున్నారు.

ఇప్పుడు ఈ దివ్యమైన ప్రకాశాన్ని చూసి ప్రపంచం వారు కూడా ఈ అలౌకిక ప్రకాశము ఎక్కడి నుండి వస్తుంది అని ఆలోచిస్తున్నారు. అందరి దృష్టి మీ అందరి వైపు ఉంది.

ఈ రోజు స్మృతి దివసము నాడు స్మృతి దీపాలైన మిమ్మల్ని చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఎంతగా ఒక్కొక్క దీపమూ తన దృశ్యాన్ని చూపిస్తుంది! దీనితో విశ్వ పరివర్తన జరుగుతుంది. అంధకారం మారి ప్రకాశంలోకి వస్తుంది. ఈ ప్రకాశము ఎక్కడినుండి వస్తుంది అన్న ఆలోచన ఇప్పుడు అందరి మనసులలో ఉంది. నెమ్మది నెమ్మదిగా ఈ ప్రకాశాన్ని చూసి, దీపాలైన మిమ్మల్ని చూసి చాలా సంతోషిస్తారు కూడా. ఈ ప్రకాశము నాలుగు వైపులా వ్యాపించాల్సిందే. అచ్ఛా.

**ఢిల్లీ-ఆగ్రా జోన్ల సేవ టర్న్:-** ఇలా చేయి ఎత్తండి. వస్తూ ఉండండి. ఢిల్లీవారికి బాప్‌దాదా ఒక్కొక్కరికీ విశేషమైన ప్రియస్మృతులను అందిస్తున్నారు. ఢిల్లీవారు ఢిల్లీని పరిస్తాన్‌గా చెయ్యాలి, మీ రాజ్యాన్ని ఢిల్లీలో స్థాపన చెయ్యాలి. సేవ చేస్తున్నారు, ఢిల్లీ పరిస్తాన్‌గా అవ్వనున్నది అని ఇప్పుడు మరింత ఎక్కువగా ధ్వని చెయ్యండి. అందరికీ తెలియాలి. సేవ బాగా చేస్తున్నారు కానీ ఇప్పుడింకా అందరి వద్దకు ధ్వని చేరుకోలేదు. మన సత్యయుగపు రాజ్యాధికారులు గుప్త వేషంలో వచ్చి ఉన్నారని మూలమూలల వరకు తెలియజేయాలి. బ్రహ్మాకుమారీలు మంచిగా చెప్తారు అన్న పరివర్తన అయితే ఇప్పుడు సేవలో వచ్చింది, కానీ బ్రహ్మాకుమారీలు సత్యం చెప్తారు అన్న ధ్వని ఇప్పుడు రావాలి. ఆ రోజు కూడా వస్తుంది ఎందుకంటే ధ్వని చేరుకుంది కానీ ఇప్పుడు ఆ ధ్వనిలో ఫోర్సు కావాలి. అందరి దృష్టి పరివర్తన అవుతుంది, ఇది అర్థమవుతుంది కానీ చేసేది ఎవరు అన్నది ఇప్పుడింకా ప్రత్యక్షం కాలేదు. ఏదో జరగబోతుంది అని ధార్మిక ప్రజలు అర్థం చేసుకున్నారు కానీ పరమాత్మ ద్వారా వీరు క్రొత్త ఢిల్లీని తయారు చెయ్యడానికి వచ్చారు అన్న ధ్వని ప్రసిద్ధి చెందాలి. ఇది ఇంకా ఇప్పుడు స్పష్ట రీతిలో రావాలి. మీరు సేవ చేస్తున్నారు, సేవ బాగా చేస్తున్నారు. మొదట్లో వినడం ఇష్టపడని వారు ఇప్పుడు వింటున్నారు. వినేవారేంటి, వారు అయ్యేవారు కూడా అవుతారు, అవుతున్నారు. పిల్లలు చేసే సేవను చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. చేస్తున్నారు కానీ ధ్వని ఇంకా ప్రతిధ్వనించడం లేదు, నలు వైపులకూ వ్యాపించడం లేదు. వ్యాపిస్తుంది కానీ ఎంత వేగంతో వ్యాపించాలంటే ప్రతి ఒక్కరి నోటి నుండి విశ్వపిత వచ్చారు, విశ్వపిత పిల్లలు గుప్త వేషంలో తమ కార్యాన్ని చేస్తున్నారు అని రావాలి. ఇప్పుడు కొద్దికొద్దిగా ధ్వని వ్యాపిస్తుంది కానీ ఇప్పుడు మరింత జోరుగా వ్యాపించాలి. మొదలయింది కానీ మూల మూలలో ఇప్పుడు నలు వైపుల ధ్వని చేసేవారు 'పరివర్తన అవ్వవలసిందే' అని స్పష్టంగా చెప్పాలి. అలా జరుగుతుంది.

**కలకత్తా గ్రూపు వచ్చింది, మొత్తం పూల అలంకారాన్ని చేసారు:-** కలకత్తా సోదరీ సోదరులందరికీ, ఇక్కడికి వచ్చినవారు కావచ్చు, అక్కడున్నవారు కావచ్చు, కలకత్తా నుండి వ్యాప్తి అయిన ధ్వని ఏమిటంటే ఏదో జరుగుతుంది, కానీ ఆలోచిస్తున్నారు, లోలోపల అర్థం చేసుకుంటున్నారు, కొంత పరివర్తన అయితే కనిపిస్తుంది కానీ, 'పరివర్తన చేసే మన తోటివారు ఇప్పుడు తమ కర్తవ్యాన్ని చేస్తున్నారు' అని ఇప్పుడు జోరుగా ఎంతో ఆడంబరంగా చెప్పాలి. ముందు ఈ కర్తవ్యం స్పష్టమవుతుంది. కానీ ఏదో పరివర్తన జరుగుతుందని అర్థం చేసుకున్నారు. ఒకప్పటిలా ఇప్పుడు పరిస్థితి లేదు. జరగడం కష్టం, ఎలా అవుతుంది, ఏమవుతుంది అన్న ప్రశ్నలు లేవు. జరుగుతుంది అని ఇప్పుడు అర్థం చేసుకున్నారు కానీ ఎప్పుడు, ఎలా అన్నది అప్పుడప్పుడు అర్థమవుతుంది కానీ ఆబూ వైపుకు సూచించాలి, ఆబూలో ఈ కార్యం జరుగుతుంది అని ఇంకా స్పష్టంగా బుద్ధిలోకి రాలేదు. ఈ కర్తవ్యం గురించి బ్రహ్మాకుమారీలు చెప్పేవారు కానీ గుప్తంగా జరుగుతుంది అని మొదట్లో అనుకునేవారు. ఇప్పుడు, బ్రహ్మాకుమారీలు ఏదో పరివర్తనా కార్యాన్ని చేస్తున్నారు అని అంటున్నారు కానీ స్పష్టంగా లేదు. బ్రహ్మాకుమారీలే నిమిత్తమై ఉన్నారు అని అనుకోవాలి, కొంతమంది అర్థం చేసుకున్నారు కానీ ప్రత్యక్ష రూపంలో కాదు, ఆ సమయం కూడా వస్తుంది. ఇప్పుడు మీలో వస్తున్న పరివర్తన ప్రభావాన్ని

చూపుతుంది, ఇలా జరుగుతూ జరుగుతూ చివరకు స్పష్టమవుతుంది.

**దాదీ జానకితో:-** (నా బాబా) నా బిడ్డా! చాలా చక్కగా నడిపిస్తున్నారు, నడుస్తూ ఉంటారు. నిమిత్తంగా అయినందుకు మీకు చాలా చాలా అభినందనలు.

**డబుల్ విదేశీయులు 400 మంది వచ్చారు:-** మంచిది, అభినందనలు. తండ్రి కర్తవ్యాన్ని ప్రసిద్ధి చెయ్యడానికి మీరందరూ నిమిత్తంగా అయి ఉన్నారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. చేస్తున్నారు, పెరుగుతున్నారు కూడా కానీ వేగాన్ని కొంచెం పెంచండి. ఆరంభమయితే అయింది, ఏదో జరగబోతుంది అని అర్థమవుతుంది, లక్షణాలు అందరికీ తెలుస్తున్నాయి కానీ ఇది చెప్పడానికి ఎవరన్నా నిమిత్తంగా అవ్వాలి, అది ఇప్పుడు జరుగుతుంది. గుప్తంగా ఉన్నారు. జరుగుతుంది. బాబాను ప్రత్యక్షం చెయ్యాల్సిందే అని మీరు కూడా దృఢ సంకల్పం పెట్టుకోండి. సంకల్పం ఉంది కానీ ఇప్పుడు సంకల్పంలో దృఢత్వాన్ని తీసుకురండి. అవ్వాల్సిందే, అవుతుంది కానీ ఈ వైపు కొంచెం పెట్టండి. మీ మీ వైపు నుండి మీ వంతు చేస్తున్నారు, చెయ్యడం లేదని కాదు కానీ అందరూ కలిసి ఈ ధ్వనిని ప్రతిధ్వనించేట్లు చెయ్యాలి. జరగాల్సింది జరుగుతుంది. జరిగిపోతుంది.

అందరూ సంతోషంగా ఉన్నారా! సంతోషంగా ఉన్నారా, చేతులెత్తండి. తయారుగా ఉన్నారా? తయారుగా ఉన్నారు కదా! ఏదైనా చెయ్యాలి, ఏదైనా చెయ్యాలి అని అందరిలోనూ ఉత్సాహం ఉంది కానీ వేగాన్ని పెంచండి.

బాప్‌దాదా సభను చూసి సంతోషిస్తున్నారు ఎందుకంటే పిల్లలందరిలో ఏదైనా చెయ్యాలి, ఏదైనా చెయ్యాలి అన్న సంకల్పం ఉంది. మీ ఈ సంకల్పం ఏదో ఒక అద్భుతాన్ని చూపిస్తుంది. సంకల్పం బాగుంది. ఇప్పుడు ఏదైనా కొత్తగా జరగాలి, కొత్తగా జరగాలి అని అందరి మనసులలో ఉంది కదా. మరి అందరూ ఎంతో సంతోషంగా సంగఠనలో ఈ సంకల్పం చేసి ఉండవచ్చు - ఇప్పుడు భారతదేశంలో కనీసం మిగిలిపోయిన ఏరియాలలో బాధ్యతను పూర్తి చెయ్యాలి. ప్రతి ఒక్కరి ఏరియాలోని ముఖ్య పట్టణంలో బ్రహ్మకుమారీలు ఏమి కోరుకుంటున్నారు అన్నది ప్రసిద్ధి కావాలి. ఇప్పుడు బ్రహ్మకుమారీలు కోరుకుంటున్న దానిలో సహయోగులుగా అయితే అవుతున్నారు, అవుతారు కూడా. ఇప్పుడు నెమ్మది నెమ్మదిగా ప్రసిద్ధి అవుతుంది, అయిపోతుంది కూడా అందుకే ఉల్లాస ఉత్సాహాలతో ముందుకు సాగండి. మీరు ఒక్కొక్కరు నిమిత్తులు, కేవలం పెద్దవారు మాత్రమే నిమిత్తులు అని అనుకోకండి, అందరూ చేస్తారు. చేస్తున్నారు అందుకు పాస్, అందుకు అభినందనలు. కానీ ఇప్పుడు ధ్వని ఇంకొంచెం ప్రతిధ్వనించాలి. భారతదేశంలో భారతదేశపు తండ్రి గుప్తవేషంలో వచ్చి ఉన్నారు అన్న ధ్వని ఇంకాస్త స్పష్టంగా వ్యాపించాలి. దుఃఖమైతే పెరుగుతుంది. అందరూ విసుగు చెంది ఉన్నారు కానీ అప్పుడప్పుడు వారికి లభించే అల్పకాలిక సుఖం వారిని నిద్ర పుచ్చుతుంది. సేవలో కూడా ఏ ఏ ఏరియా చెయ్యాలని పరిశీలించుకోండి. ప్రతి సెంటరువారు తమ తమ ఏరియాను పరిశీలించుకుని అక్కడ సేవా ధ్వనిని వ్యాప్తి చెయ్యండి. కొన్ని ప్రదేశాలలో మంచిగా ఉంది కానీ పూర్తి భారతదేశాన్ని మేల్కొల్పాలి, కనుక ఇప్పుడు చెక్ చేసుకోండి, ఛాన్స్ తీసుకోండి. నలువైపుల ఇప్పుడు ధ్వని వ్యాపించాలి - ఇప్పుడు మేము స్వయం పరివర్తన అవ్వాలి, విశ్వ పరివర్తనా కార్యంలో ఉండాలి. మరి అందరూ సంతోషంగా ఉన్నారా? సంతోషంగా ఉన్నారా? రెండ్రెండు చేతులెత్తండి.

**మోహిని అక్కయ్యతో:-** ఇప్పుడు ఆరోగ్యం మంచిగా అవుతూ ఉంది, అయిపోతుంది కనుక నెమ్మది నెమ్మదిగా సేవలో పాల్గొంటూ ఉండండి (మీ వరదానంతో శక్తి లభిస్తుంది). సేవా ఆసక్తి కూడా ఉంది, అది మిమ్మల్ని ముందుకు తీసుకు వెళ్తుంది (సేవా ఉత్సాహం ఉంది) అయిపోతుంది. మీరు స్వయాన్ని కూడా నడిపిస్తున్నారు, సేవ కూడా జరుగుతుంది, ఏమీ ఫర్వాలేదు.

**ముగ్గురు అన్నయ్యలతో:-** సమయపు వేగాన్ని అయితే మీరందరూ చూస్తూనే ఉన్నారు. సమయం ఇప్పుడు స్పష్టమవుతూ ఉంది. గుప్త వేషంలో బ్రహ్మకుమారీలు కార్యాన్ని చేస్తున్నారు. ఈ సంగతిని మొదట్లో అర్థం చేసుకోలేదు, కానీ ఇప్పుడు విశ్వ పరివర్తనా కార్యాన్ని వీరు ఉల్లాస ఉత్సాహాలతో ముందుకు నడిపిస్తున్నారు అని అర్థం చేసుకున్నారు కావున ఇప్పుడు వాయుమండలంలో కూడా మార్పు వచ్చింది, నెమ్మది నెమ్మదిగా భావన పెరుగుతుంది. ఇప్పుడు సేవా ధరిత్రి తయారయింది. ఇప్పుడు ఎంత చేస్తే అంత లాభాన్ని పొందగలరు.

ఈనాటి స్మృతి దివసము నాడు పిల్లలందరిలో స్మృతితోపాటు సమర్థత కూడా కావాలి. పిల్లలందరూ ఈ స్మృతి దివసము నాడు ఏదో ఒక విశేషతను దృష్టిలో పెట్టుకుని స్వయంలో ధారణ చేసుకోండి. విశేషమైన రోజున విశేషతను ధారణ చేసుకోండి. మీలో మీకు కనిపించిన లోపాన్ని ఈరోజు సమాప్తం చేసి ఏదైనా ఉల్లాస ఉత్సాహాల సంకల్పాన్ని ధారణ చేసుకోండి. నిద్రించే ముందు ఈ సంకల్పం చెయ్యండి మరియు అమృతవేళ దానిని రిపీట్ చేసి సదాకాలం కోసం అటెన్షన్ ఇస్తూ బాబా సమానంగా అవ్వవలసిందే. అందరూ ప్రియస్మృతులను స్వీకరించండి ఎందుకంటే అందరూ ఎంతో ఉల్లాస ఉత్సాహాలతో వచ్చారు. అందరూ కలిసి 18 జనవరి జరుపుకుంటున్నారు. 18 జనవరి విశేషత ఏమిటి, ఆ విశేషతను స్వయంలో ధారణ చేసుకుని ముందుకు సాగుతూ ఉండండి, ముందుకు సాగాల్సిందే. స్వయంలో ఉన్న లోపాన్ని ఈరోజు రాత్రికల్లా ఆలోచించుకుని సంకల్పం చేసి పడుకోండి - ఇది పక్కాగా నిశ్చయించుకోండి.

డబుల్ విదేశీయులు లేవండి, లేచి నిల్చోండి. చాలా మంచిది. అందరికీ చాలా చాలా చాలా ప్రియస్మృతులు. ఇక ముందు కోసం పూర్తిగా సంపన్నత అన్న వరదానము ఉంది.

**దాదీ జానకితో వీడ్కోలు సమయంలో:-** చాలా మంచి పాత్రను నిర్వహిస్తున్నారు.

## "తండ్రి మరియు పిల్లల ప్రేమ అమరమైనది మరియు అలౌకికమైనది, మీకు బాబా పరిచయంతో పాటు ప్రాప్తులు కూడా లభించాయి, అలాగే సేవలో కూడా ముందుకు వెళ్తూ అందరికీ ఉల్లాస-ఉత్సాహాలను ఇవ్వండి, ఇప్పుడిక ఎవ్వరి ఫిర్యాదు రాకూడదు"

ఓం శాంతి. పిల్లలందరికీ, సమ్ముఖంలో ఉన్నవారు కావచ్చు, వివిధ స్థానాలలో ఉన్నవారు కావచ్చు, నలు వైపుల ఉన్న పిల్లలకు ఈనాటి రోజుకు అభినందనలు, అభినందనలు, అభినందనలు. ఈ అభినందనల రోజు చాలా ప్రియమైనది మరియు డ్రామాలో పిల్లలైన మీ ప్రేమకు ప్రత్యేకమైన గుర్తు. తండ్రి-పిల్లల మిలనము సమ్ముఖంలో సాకారంలో జరుగుతుంది కావున ముందుగా ఎవరైతే ముందు కూర్చుని ఉన్నారో వారితో మిలనము మరియు అభినందనలు, అభినందనలు. ఈరోజు విశేషంగా స్థాపన కార్యానికి విశేషమైన రోజు. ఈరోజు పిల్లలు తండ్రిని తెలుసుకున్నారు, తండ్రి పిల్లలను తెలుసుకున్నారు. 'నా పిల్లలు' అని బాబా అంటారు, 'నా బాబా' అని పిల్లలు అంటారు. ఒక్కొక్కరికీ, ముందు లేక వెనక కూర్చున్న పిల్లలకు బాప్‌దాదా ఈనాటి రోజుకు సమ్ముఖ మిలనం జరుపుకుంటున్నందుకు అభినందనలు తెలుపుతున్నారు. ప్రతి ఒక్కరి ముఖంలో ఈరోజు మిలనపు భాగ్యము, ప్రతి ఒక్కరి ముఖంలో సంతోషము రూపంలో కనిపిస్తుంది. పిల్లలు ఒక్కొక్కరినీ సమ్ముఖంగా కలిసే భాగ్యాన్ని చూసి బాప్‌దాదా కూడా హర్షిస్తున్నారు. పిల్లలు ప్రతి ఒక్కరి మస్తకంపై నా బాబా, ప్రియమైన బాబా, మధురమైన బాబా అన్న అల, మిలనపు ముఖంలో కనిపిస్తూ ఉంది. బాబా కూడా పిల్లలు ఒక్కొక్కరికీ ముందు వెనుక ఉన్న అందరినీ చూసి ఎంతగానో హర్షిస్తున్నారు. ఆ సంగతి బాబాకు తెలుసు, మీకు తెలుసు. బాబా హృదయంనుండి పిల్లలు ఒక్కొక్కరి కోసం వాహ్ పిల్లలు వాహ్! అని వెలువడుతుంది. సమ్ముఖంలో మిలనము జరుగుతుంది.

బాప్‌దాదా ముందు, వెనుక మూలన కూర్చున్న పిల్లలందరినీ చూసి వాహ్ పిల్లలూ వాహ్ అన్న పాటను పాడుతున్నారు. పిల్లలు ప్రతి ఒక్కరూ ఎంతటి మధురమైన స్మృతిలో కూర్చుని ఉన్నారో బాప్‌దాదా చూస్తున్నారు. మూల-మూలన, వెనుక ముందు కూర్చుని ఉన్న పిల్లలు ప్రతి ఒక్కరూ బాబాను చూసి ఎంతగానో హర్షిస్తున్నారు. బాబా కూడా పిల్లలు ప్రతి ఒక్కరినీ చూసి వాహ్ వాహ్ పిల్లలూ అన్న పాటను పాడుతున్నారు ఎందుకంటే ఇటువంటి మిలనము సదా జరగదని బాబాకు తెలుసు. కానీ ఈనాటి ఈ తోడు యొక్క అనుభవం, పిల్లలు ప్రతి ఒక్కరి స్నేహాన్ని చూసి అందరి హృదయాలు పులకరిస్తున్నాయి. అప్పుడప్పుడూ జరిగే ఈ సాకార మిలనము బాబా హృదయాన్ని ఆకర్షిస్తుంది. బాబా కూడా వాహ్ పిల్లలూ వాహ్ అన్న పాటను పాడుతున్నారు, పిల్లలు కూడా వాహ్ బాబా వాహ్! అనే పాటను పాడుతున్నారు. డ్రామాలో ఈ సంగమయుగ పాత్ర ఎంతోఉంది, ఇందులో పిల్లలు బాబాను చూస్తున్నారు, తెలుసుకున్నారు మరియు బాబా పిల్లలను చూసి ఎంతగానో సంతోషిస్తున్నారు. పిల్లలు ప్రతి ఒక్కరి నోటినుండి నా బాబా, ప్రియమైన బాబా అని వెలువడుతుంది. బాబా నోటి నుండి కూడా వాహ్ పిల్లలూ వాహ్! అని వెలువడుతుంది. పిల్లలు ప్రతి ఒక్కరూ ఎలా తమ జన్మ సిద్ధ అధికారమును సమ్ముఖంలో కలిసే అనుభవాన్ని చేసుకుంటున్నారు! పిల్లలు ప్రతి ఒక్కరి ముఖాన్ని చూసి బాబాకు చాలా-చాలా-చాలా సంతోషంగా ఉంది.

బాబాకు కూడా పిల్లలందరినీ చూసి ఏమనిపిస్తుంది! పిల్లలందరికీ హృదయపూర్వక ప్రేమ ఎంతగానో ఉంది. ఒకవేళ బాప్‌దాదా పిల్లలు ఒక్కొక్కరి ప్రేమను వర్ణిస్తే ఎన్నో పుస్తకాలు తయారవుతాయి. కానీ ఇది హృదయానికి తెలుసు, బాబా మరియు పిల్లలకు తెలుసు. ఇప్పుడు పిల్లలకు ఉన్న ఈ మిలనపు ముఖాన్ని, అందులోనూ పిల్లలు యథాశక్తి ఉన్నప్పటికీ తండ్రి-పిల్లల మధ్య ప్రేమ అమరమైనది, అలౌకికమైనది. బాబా సంతోషిస్తున్నారు. పిల్లలు ఒక్కొక్కరినీ వాహ్ పిల్లలూ వాహ్! అని అంటున్నారు. బాబాకు కూడా సంతోషంగా ఉంది. కొద్ది సమయం జరిగే ఈ సమ్ముఖ మిలనము ఎంత ప్రియంగా ఉంది! ప్రపంచంలోని పిల్లలందరూ తమ తండ్రిని తెలుసుకుని స్వయాన్ని ముందుకు తీసుకువెళ్ళాలి అన్న ఉల్లాస ఉత్సాహాలు ప్రతి ఒక్కరిలో ఉన్నాయి. ఈరోజు బాప్‌దాదా పిల్లలందరి హృదయపూర్వక ప్రేమను చూస్తున్నారు మరియు వారిపట్ల చాలా-చాలా హృదయపూర్వక దీవెనలను, హృదయపూర్వక అభినందనలను ఇస్తున్నారు. వాహ్ డ్రామా వాహ్! ఈ మిలనము కూడా తక్కువైనదేమీ కాదు. బాప్‌దాదా అయితే తమ హృదయంలోనే పిల్లలతో మిలనాన్ని జరుపుకుంటూ ఉంటారు. పిల్లలు లేనిదే ఉండలేరు. ఈ మిలనపు కథలైతే చాలానే ఉన్నాయి కానీ ఇప్పుడైతే పిల్లలను సమ్ముఖంలో చూసి చాలా సంతోషంగా ఉంది. బాప్‌దాదా కూడా పిల్లల ప్రేమలో వాహ్ పిల్లలూ వాహ్ అన్న పాటను పాడుతున్నారు.

ఈనాటి మిలనము ఉన్నదే కలుసుకునేందుకు. ఇటువంటి మిలనాన్ని చూసి పిల్లలు ప్రతి ఒక్కరూ ఎంతగానో సంతోషిస్తున్న విషయాన్ని బాప్‌దాదా చూస్తున్నారు, ముందు బాప్‌దాదా తర్వాత పిల్లలు. పిల్లల్లో ఒక్కరిని కూడా చూడకుండా బాప్‌దాదా ఉండలేరు. వెనుక కూర్చున్నాకానీ సాకారంలో పిల్లలను చూసి బాప్‌దాదాకు కూడా సంతోషం, పిల్లలకు కూడా సంతోషం.

మరి ఇకముందు ఎటువంటి అద్భుతాన్ని చేసి చూపిస్తారు? మిలనపు మేళానైతే జరుపుకున్నారు, ఇప్పుడిక ఎటువంటి అద్భుతాన్ని చేసి చూపిస్తారు? మెజారిటీ ప్రతి ఒక్కరి మనసులలో, మా బాబా పిల్లలను కలవకుండా ఉండలేరు అని తెలియాలి.

డ్రామా పాత్రను చూసి, ఆ రోజు ఏమిటి, ఈ రోజు ఏమిటి అని పిల్లలు తప్పకుండా ఆలోచిస్తుండటాన్ని బాప్‌దాదా చూసారు. కానీ తెలివైనవారిగా అయ్యి సేవా పాత్రను మంచిగా నిర్వహిస్తున్నారు. సేవా పాత్రను నిర్వహించే పిల్లలను చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు ఎందుకంటే విశ్వంలో చివరకు, “మా బాబా వచ్చేసారు” అన్న విషయం తెలుస్తుంది. కానీ ఎలా అయితే సాకారంలో కూడా విశ్వంలోని కొంతమంది పిల్లలకే తండ్రిని తెలుసుకునే అధికారము మరియు ప్రాప్తి లభించాయో అలాగే పిల్లల ఈ భాగ్యం కారణంగా తండ్రి మరియు పిల్లల మిలనము జరుగుతుంది. డ్రామాలోని ఈ పాత్ర కూడా మనసుకు సంతోషాన్నిస్తుంది. బాబాకు కూడా సంతోషం, పిల్లలకు కూడా సంతోషం. కనుక బాప్‌దాదా డ్రామానుసారంగా సాకారంలో పిల్లలను కలుసుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉన్నారు. ఈ మిలనము కూడా డ్రామాలో ఎంతో మంచి పాత్రగా నిర్ధారింపబడి ఉంది. మీరు కూడా సంతోషిస్తున్నారు కదా! మిలనపు ఈ పాత్రను చూసి బాబాకు కూడా సంతోషం, పిల్లలకు కూడా సంతోషం. కానీ ఈ మిలనానికి మరియు ఆ మిలనానికి ఎంత తేడా ఉంది! డ్రామాలోని పాత్రగా భావించి ప్రతి ఒక్కరూ ఈ పాత్ర నుండి శక్తిని, ప్రేమను మరియు ఉల్లాసాన్ని తీసుకుంటున్నారు. బాప్‌దాదా కూడా పిల్లలను కలుసుకుని ఎంతగా సంతోషిస్తుండవచ్చు, అదైతే పిల్లలకు కూడా తెలుసు మరియు బాబాకు కూడా తెలుసు. మరి ఈ అవకాశాన్ని కూడా డ్రామా మంచిగా చేసింది, బాప్‌దాదా పిల్లలు ఒక్కొక్కరినీ చూసి ఎంతో సంతోషిస్తున్నారు మరియు ఎన్నో అభినందనలను మనస్ఫూర్తిగా ఇస్తున్నారు.

కావున వాహ్ పిల్లలూ వాహ్ అనే పాటనే పాడుతారు. అందరూ సంతోషంగా మరియు అడుగులు ముందుకు వేసే నిమిత్తులుగా అయ్యారు కదా! తేడా ఉన్నాకానీ మిలనమైతే జరుగుతుంది. బాప్‌దాదా కూడా పిల్లలను చూసి ఎంత సంతోషిస్తారంటే, చాలా సంతోషిస్తారు. పిల్లలు ఒక్కొక్కరినీ చూసి ఏమి చెయ్యాలనిపిస్తుందంటే, అది బాప్‌దాదా హృదయానికే తెలుసు. పిల్లలు నంబరువారీగా ఉన్నాకానీ పిల్లలు మరియు తండ్రి మిలనమైతే జరుగుతున్నందుకు బాప్‌దాదాకు సంతోషంగా ఉంది. పిల్లలు స్మృతిలో అయితే ఉంటారు, స్మృతి చేస్తారు కానీ మాయతో కూడా పోరాడుతూ ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. బాప్‌దాదా సూక్ష్మంలో పిల్లలు ప్రతి ఒక్కరికీ అభినందనలు ఇస్తున్నారు - వాహ్ పిల్లలూ వాహ్! తండ్రి మరియు పిల్లల ఈ మిలనము అమరమైనది మరియు అమరంగా ఉంటుంది.

అందరూ శారీరక రూపంలో మరియు ఆత్మ రూపంలో సంతోషంగా ఉన్నారు కదా! చేతులూపండి. అందరి చేతులను బాప్‌దాదా చూస్తున్నారు. చాలా మంచిది. అభినందనలు. హృదయపూర్వక ప్రేమ, సత్యమైన ప్రేమ ఎప్పటికీ తొలగదు అని బాప్‌దాదా చూసారు. కనుక బాప్‌దాదా కూడా వాహ్ పిల్లలూ వాహ్ అన్న పాటను పాడుతూ ఉంటారు. స్మృతిలో ఉండే ప్రయత్నాన్ని చేసే పిల్లలందరినీ చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఇందుకు అభినందనలు, అభినందనలు, అభినందనలు. బాబా కూడా పిల్లలను గుర్తు చేసుకుంటూ ఉంటారు, మర్చిపోయారనుకోకండి. పిల్లలు ప్రతి ఒక్కరూ బాప్‌దాదా హృదయంలో ఉన్నారు. నంబరువారీగా ఉన్నాకానీ స్మృతిలో అయితే ఉంటారు. మరి బాప్‌దాదా ఈరోజును మహాన్‌గా భావిస్తున్నారు ఎందుకంటే ఈరోజు తండ్రి మరియు పిల్లల మిలనము సమ్ముఖంలో జరుగుతుంది. బాబాకు కూడా సంతోషం, పిల్లలకు కూడా సంతోషం. ఇప్పుడిక ముందు కోసం ధ్వనిని వ్యాపింపజేసేందుకు కొత్త కొత్త కార్యక్రమాలను తయారు చెయ్యండి, దీని ద్వారా ప్రపంచంలోని వారు మేల్కొని ఉండాలి, నిద్రించకూడదు. మేల్కొల్పుతూ ఉండండి, ముందుకు వెళ్తూ ఉండండి. మీ భాగ్యం ముందు వారిని చూస్తే అయ్యో పాపం అనిపిస్తుంది. కానీ ఈ రోజులను గుర్తు చేసుకునే సమయం కూడా వస్తుంది కనుక మీరు మీ కార్యాన్ని చేసుకుంటూ వెళ్ళండి. పాపం వారు. మీరైతే భాగ్యశాలురు, మీకు మీ భాగ్యం ప్రాప్తించింది, దానిని అనుభవం చేసుకుంటున్నారు. అవ్యక్తమైనప్పటికీ పిల్లలు గుర్తించినందుకు బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు మరియు సేవా భాగ్యాన్ని కూడా తీసుకుంటున్నారు.

అందరితో ఇప్పుడు ఈ విధితోటే కలవడం జరుగుతుంది. వారు కలుస్తున్నారు, ఇందులో కూడా బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఇంకే పాటను పాడుతారు? వాహ్ భాగ్యశాలి పిల్లలూ వాహ్!

**సేవ టర్న్ ఇండోర్ మరియు భోపాల్ జోన్‌వారిది:-** (25వేలమంది సోదరసోదరీల గ్రూపు వచ్చింది, 200మంది ఇండోర్ హాస్టల్ కుమారీలు వచ్చారు) ఈ పాత్ర కూడా నిర్ధారింపబడి ఉంది, అది జరుగుతుంది. బాప్‌దాదా కూడా పిల్లలను కలుసుకుని సంతోషిస్తారు. ఎంతటి భాగ్యశాలి పిల్లలు! ఈ భాగ్యాన్ని చూసి పదేపదే మనసులో, నోటితో వాహ్ పిల్లలు, వాహ్ భాగ్యశాలి పిల్లలూ వాహ్ అని వెలువడుతుంది. అచ్ఛా. ఏ పాత్ర అయితే జరుగుతుందో అది డ్రామానుసారంగా జరగాల్సి ఉంది, జరుగుతుంది. ఇప్పుడు ప్రతి ఒక్కరూ బాబా స్మృతిలో ఉండాలి, సేవలో ముందుకు వెళ్ళాలి. ఎవరైతే పాపం తెలుసుకోలేదో వారి సేవను నలువైపుల ఎంతో సంతోషంగా చెయ్యండి. మీకు తెలుసు కానీ మాకు తెలీలేదు అన్న ఫిర్యాదు రాకూడదు. సేవ కూడా చెయ్యండి, వారికి ఉల్లాస ఉత్సాహాలను ఇచ్చి ముందుకు నడిపించండి. సందేశమునిచ్చే మీ కార్యాన్ని బాగా యుక్తియుక్తంగా చెయ్యండి. మూలన ఉన్న ఇచ్ఛుకులు మిగిలిపోకూడదు. సందేశాన్ని ఇప్పుడు కూడా నలువైపుల భిన్న భిన్న విధాలుగా ఇస్తూ ఉండండి. సేవ, స్మృతి రెండిటి బ్యాలెన్సును పెట్టి ఇతరులను కూడా ముందుకు నడిపించండి. వెనుక వచ్చిన వారు కూడా తక్కువేమీ కాదు, లభించిన ఛాన్సును తీసుకుంటున్నందుకు బాప్‌దాదాకు సంతోషంగా ఉంది. కానీ మీ అవస్థపై శ్రద్ధ పెట్టండి.

కొద్దిమందే ఉన్నప్పటికీ కొద్దిమంది శక్తిశాలిగా ఉన్నారు. అన్నిటినీ చూసేసారు కదా, కనుక తెలుసుకోవడంలో తెలివైనవారే. బాప్‌దాదా ఇటువంటి పిల్లలను చూసి సంతోషిస్తున్నారు.

**డబుల్ విదేశీయులు, 65 దేశాల నుండి 1100మంది సోదరసోదరీలు వచ్చారు:-** మంచిది. వస్తూ ఉంటారు మరియు సేవను పెంచుతూ ఉంటారు, ఇందుకు అభినందనలు, అభినందనలు. ఏదో ఒక విధితో పూర్తి ప్రపంచంలో దీనిని వ్యాపింపజేస్తూ ఉండండి. ఇప్పటికీ మీ పరివారంవారు నలువైపులలో దాగి ఉన్నారు, కనుక సేవా పాత్రను నలువైపుల జరుపుతూ ఉండండి. మీరు కూడా మాకు తెలపలేదు అన్న ఫిర్యాదు రాకూడదు. వ్యాపింపజేస్తూ ఉండండి, మీ పరివారపు ఆత్మలను మీవారిగా చేస్తూ ఉండండి. పిల్లలు నిశ్చింతగా ఉండటాన్ని చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు, నిశ్చింతగా ఉంటారు.

**మొదటిసారి వచ్చిన పిల్లలు చాలామంది ఉన్నారు:-** చూడండి, చాలామంది మొదటిసారి వచ్చినవారు ఉన్నారు. ఇప్పుడు సేవను చేస్తున్నట్లుగా సేవలో ముందుకు కూడా వెళ్తూ ఉండండి. ఇప్పుడింకా చాలామంది మిగిలి ఉన్నారు, వారు కోరుకుంటున్నారు కానీ చేరుకోలేకపోతున్నారు. మీ సేవను పెంచుతూ ఉండండి. సందేశాన్ని ఇస్తూ ఉండండి. ప్రోగ్రాములు చేస్తూ ఉండండి. మీరు ఎంతగా సేవను పెంచుతూ ఉంటారో అంతగా మీపై వచ్చే ఫిర్యాదులు సమాప్తమైపోతాయి అందుకని సేవను ముందుకు తీసుకువెళ్తూ ఉండండి. ఇప్పటికీ సందేశం లభించని ఆత్మలు చాలా ఉన్నాయి. అటువంటి ఆత్మలను సేవతో మేల్కొల్పండి. ఎలా అయితే మీరు ఉల్లాస ఉత్సాహాలతో ప్రోగ్రామును తయారు చేసి సందేశాన్ని ఇస్తున్నారో, దానిని మరింత ధైర్యంతో మున్ముందుకు తీసుకువెళ్ళండి. మీరు మాకు అవకాశం ఇవ్వలేదన్న ఫిర్యాదు రాకూడదు. సేవా అవకాశాన్ని పెంచుతూ ఉండండి. ఇంత పెద్ద ప్రపంచం ఉంది, ఎవ్వరి నుండి ఫిర్యాదు రాకూడదు. నలువైపుల సేవలను పెంచుతూ ముందుకు సాగండి. అచ్ఛా.

నలువైపుల ఉన్న పిల్లలకు బాప్‌దాదా తీవ్ర పురుషార్థీ భవ అని చెప్తూ ప్రియస్మృతులను ఇస్తున్నారు. సదా అమృతవేళ లేచి తీవ్ర పురుషార్థీ భవ యొక్క ప్రియస్మృతిని గుర్తు తెచ్చుకుని ముందుకు సాగుతూ ఉండండి ఎందుకంటే బాబాకు పిల్లలందరిపై ప్రేమ ఉంది. స్టేజి మీదకు కొద్దిమందే వచ్చినా కానీ బాప్‌దాదా పిల్లలందరికీ దూరం నుండే హృదయపూర్వక ప్రియస్మృతులను తెలుపుతున్నారు.

**దాదీ జానకిగారు బాప్‌దాదాను కలుసుకుంటున్నారు, లండన్ సమాచారాన్ని వినిపిస్తున్నారు:-** మంచిది.

**న్యూయార్క్ మోహిని అక్కయ్య మీకు చాలా స్మృతులను పంపారు:-** చాలా మంచిది. మొదటినుండి ఉల్లాస ఉత్సాహాలలో ఉండేవారు. సేవా అవకాశాన్ని తీసుకునేవారు మరియు సేవను చేసి ఎంతోమందిని ముందుకు తీసుకువెళ్ళేవారు. బాప్‌దాదా ఈ బిడ్డకు విశేషమైన ప్రియస్మృతిని ఇస్తున్నారు. ఆరోగ్యం కారణంగా రాలేకపోతున్నారు కానీ బాబా స్మృతిలో బిడ్డ కూడా ఉంటుంది మరియు బాబా కూడా స్మృతిని పంపుతూ ఉంటారు. ముందుకు వెళ్తున్నారు మరియు వెళ్తూ ఉంటారు.

**మోహిని అక్కయ్యతో:-** (ఆరోగ్యం కొంచెం బాగోలేదు) లేదు, ఆరోగ్యాన్ని బాబాకు ఇచ్చేయండి. బాబా తరఫు నుండి ఇప్పుడు స్టేజిపైకి రండి. చెయ్యగలరు, వీరిలో శక్తి ఉంది. అందరితో చేతులు కలుపుతున్నారు.

**(పుణెలో జగదంబ భవనం కోసం భూమిని తీసుకోవడం జరిగింది)** పుణె వారిలో ముందు ఉత్సాహాన్ని మేల్కొల్పండి. వారు చాలా హాయిగా నిద్రిస్తున్నారు. తెలుసు కూడా, సేవపై ఆసక్తి కూడా ఉంది కానీ కొంచెం మేల్కొల్పండి. పుణెలో వీలవుతుంది.

**(బృజ్‌మోహన్ అన్నయ్య స్మృతిని పంపారు, శివ జయంతిసేవల కారణంగా చేరుకోలేకపోయారు)** వారికి కూడా స్మృతిని పంపండి.

**ముగ్గురు అన్నయ్యలతో:-** కార్య వ్యవహారాలు బాగా జరుగుతున్నాయా! (ఇప్పటి వరకు బాగా జరుగుతూ ఉన్నాయి, దాదీ లండన్ వెళ్ళి వచ్చారు) ధైర్యముంది కదా, చెయ్యాల్సిందే అని సంకల్పం ఉంటే జరిగిపోతుంది. అందరూ సంతోషంగా ఉన్నారు కదా. పరస్పరంలో సలహాలు తీసుకుంటూ ఏది చెయ్యాలన్నా మీటింగ్ చేసుకుని ముందుకు వెళ్తూ ఉండండి. బాబా సంతోషిస్తున్నారు.

**(కొత్త డైమండ్ లోటస్ హౌస్ తయారయింది, దాని ఉద్ఘాటన ఉంది)** మంచిది. (బాప్‌దాదాకు ఆహ్వానము) బాప్‌దాదా అయితే వెళ్ళి వచ్చారు.

**భూపాల్ అన్నయ్యతో:-** సేవలో ముందుకు వెళ్తూ ఉండండి. (ఆరోగ్యం సరిగా ఉండటం లేదు) బాగా పరిచయం ఉన్న వారికి చూపించారా! తెలిసిన వారితో సంప్రదించి ముందుకు వెళ్ళండి.

**బాప్‌దాదా తమ హస్తాలతో శివధ్వజాన్ని ఎగురవేసారు:-** ఈరోజు శివరాత్రి జెండా ఎగుర వేస్తున్నాము. అందరూ శివరాత్రి సందర్భంగా మనస్ఫూర్తిగా సంకల్పం చెయ్యండి - మున్ముందుకు వెళ్తూ విశ్వంలో విజయ జెండాను ఎగురవేస్తాము. పూర్తి విశ్వంలో బాబా వచ్చేసారు, నా బాబా వచ్చేసారు అన్న జయజయనాదాలు వినిపించాలి.

15-03-15 ఓం శాంతి "అవ్యక్త బాప్‌దాదా" మధువనం

# "పనులు చేసుకుంటూ నా బాబా, మధురమైన బాబా అనే రెండు మాటలే గుర్తుండాలి, ఈ అలౌకిక ప్రేమ సంబంధమే సంగమయుగపు బహుమతి"

ఓం శాంతి. అందరి ముఖాలు చిరునవ్వుతో ఉన్నాయి. బాప్‌దాదాను మరియు పరస్పరం ఒకరినొకరు నవ్వుతూ మిలనం చేసుకుంటున్నారు. ఈనాటి ముఖాలలో ప్రతి ఒక్కరూ చాలా సమయం తర్వాత సాకార రూపంలో, ముందు వెనుక కూర్చున్న వారు నయనాల మిలనము జరుపుకుంటున్నారు. ప్రతి ఒక్కరి మనసు నా బాబా, మధురమైన బాబా, ప్రియమైన బాబా అన్న పాటనే పాడుతుంది. తండ్రి-పిల్లలు మిలనము జరుపుకోవడాన్ని చూసి ఎంతమంది ఆత్మలు సంతోషిస్తున్నాయి. అందరి ముఖాలలో మిలనపు సంతోష ముఖము కనిపిస్తుంది. సమీపంగా ఉన్నవారు కావచ్చు, దూరంగా ఉన్నవారు కావచ్చు కానీ చివరలో ఉన్నవారిలో కూడా మిలనపు ఉల్లాస ఉత్సాహాలు బాప్‌దాదాను తమ వైపుకు ఆకర్షిస్తున్నాయి. బాబా నోటి నుండి వాహ్, మనస్ఫూర్తిగా గుర్తు చేసే నా పిల్లలూ వాహ్! అని వెలువడుతుంది. బాబా హృదయంలో పిల్లలు, పిల్లల హృదయంలో బాబా. అందరి మనసులలో మిలనము యొక్క సంతోషపు అల కనిపిస్తుంది. బాబా కూడా హృదయపూర్వకంగా వాహ్ పిల్లలూ వాహ్! అన్న పాటను పాడుతున్నారు. పిల్లలు కూడా వాహ్ బాబా వాహ్! అన్న పాటనే పాడుతున్నారు. వాహ్ అనగానే అందరి ముఖాలలో సంతోషపు దృశ్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఎవరు ఎంత దూరంగా కూర్చున్నా కానీ అందరి హృదయాలలో వాహ్ బాబా వాహ్ మరియు బాబా హృదయంలో వాహ్ పిల్లలూ వాహ్, ముఖంలో హృదయపూర్వక మిలనపు అల స్పష్టంగా కనిపిస్తుంది. నోటితో పాటను పాడటం లేదు కానీ ప్రతి ఒక్కరి హృదయం నుండి వచ్చే పాట ముఖంలో కనిపిస్తుంది. ప్రతి ఒక్కరి ముఖము హర్షితముఖంతో, ఎంత మధురమైన చిరునవ్వుతో ఉంది! బాబా కూడా హృదయంలో వాహ్ పిల్లలూ వాహ్! అన్న పాటనే పాడుతున్నారు. ప్రతి ఒక్కరి ముఖంలో బాబా ఇదే చూస్తున్నారు మరియు హృదయపూర్వకంగా అంటున్నారు, హృదయం నుండి వచ్చే ధ్వని బాబా వద్ద స్పష్టంగా కనిపిస్తుంది. బాబా పాట వాహ్ పిల్లలూ వాహ్ అని, పిల్లల పాట ఇదే-వాహ్ బాబా వాహ్. ప్రతి ఒక్కరి ముఖంలో వాహ్-వాహ్ చిహ్నాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కొందరు పాట రూపంలో, మరి కొందరు హృదయపు ధ్వని రూపంలో దీనిని నయనాల ద్వారా తమ మనసులోని పాటను పాడుతూ కనిపిస్తున్నారు. పిల్లలు ప్రతి ఒక్కరూ హృదయాభిరాముని హృదయ సితారలు అని బాబా కూడా పిల్లలు ఒక్కొక్కరికీ రెస్పాన్స్ ఇస్తున్నారు. వాహ్ పిల్లలూ వాహ్ సితారలు వాహ్!

ఈరోజు అందరి ముఖాలలో మూర్తి కనిపిస్తుంది. బాబా కూడా వాహ్ పిల్లలూ వాహ్! అన్న పాటను మనసులో పాడుకుంటున్నారు. ముఖం చూడాలని ఎంతో కాలం నుండి ఉన్న ఆశ ఈరోజు ప్రాక్టికల్‌గా కనిపిస్తుంది. కావున పిల్లల మనసులలో వాహ్ బాబా వాహ్, బాబా హృదయంలో వాహ్ పిల్లలూ వాహ్, ఈ హృదయపు పాట అందరికీ తమదీ వినిపిస్తుంది మరియు సర్వులదీ వినిపిస్తుంది. పిల్లలు ఎదురుగా వచ్చి పాడుతున్నంత స్పష్టంగా బాప్‌దాదా పిల్లల హృదయ పాటను వింటున్నారు. బాప్‌దాదా ఆ హృదయ పాటను వింటూ-వింటూ చాలా ప్రేమను పొందుతున్నారు. పాటను వింటూ వాహ్ పిల్లలూ వాహ్ అని బాబా రెస్పాన్స్ ఇస్తున్నారు. ఇక్కడ ఎంతమంది కూర్చున్నారో, ప్రతి ఒక్కరి హృదయం నుండి నా బాబా, నా బాబా... అన్న ధ్వని వస్తుంది. పిల్లలు ప్రతి ఒక్కరికీ రెస్పాన్స్ ఇస్తున్నారు. ఎంత దూరంలో ఉన్నాకానీ, ఇక్కడైతే ఉన్నారు, అలాగే ఇతర దేశాలలో ఉన్నవారందరి నోటినుండి వాహ్ బాబా వాహ్ అన్న పాటను బాప్‌దాదా వింటున్నారు. పిల్లలు ప్రతి ఒక్కరూ వాహ్ బాబా వాహ్, నా బాబా వాహ్ అనడంలో మునిగి ఉన్నారు. హృదయం నుండి వచ్చే పాట కనుక ధ్వని వినిపించదు కానీ బాబాకు అందరి హృదయము వినిపిస్తుంది. బాప్‌దాదా కూడా రెస్పాన్స్ ఇస్తూ వాహ్ పిల్లలూ వాహ్ అంటున్నారు. అందరి హృదయాలలో ఎవరున్నారు? అందరూ ఏమని అంటున్నారు? నా బాబా. పిల్లలు పాడే పాటను బాబా విన్నారు కదా. నా పిల్లలు అని బాబా అంటారు, నా బాబా అని పిల్లలు అంటారు. ఎంతటి మధురమైన ధ్వని. నావారు అని అంటున్నారు కదా, అద్భుతం దానిదే. నా బాబా అని ప్రతి ఒక్కరి హృదయం అంటుంది. బాబా హృదయం ప్రతి ఒక్కరి కోసం నా పిల్లలూ అని అంటుంది ఎందుకంటే సాకార రూపంలో అయితే గుప్తమైన హృదయం యొక్క విషయం ఉంటుంది కానీ ప్రతి ఒక్కరి హృదయపు ధ్వని బాబా స్పష్టంగా వింటున్నారు. నా బాబా అని పిల్లలు అంటారు, నా పిల్లలు అని బాబా అంటారు. బాబా మరియు పిల్లల మిలనము ఎటువంటిది అన్నది అందరూ అనుభవీలే. అందరి నోటి నుండి వాహ్ నా బాబా వాహ్ అని వెలువడుతుంది. రెస్పాన్స్‌లో ప్రతి ఒక్కరికీ వాహ్ పిల్లలూ వాహ్ అని లభిస్తుంది. కానీ ఈ మిలనము విచిత్రమైనది. అందరూ వాహ్ బాబా వాహ్ అని రెస్పాన్స్ ఇస్తున్నారు, కానీ అందరూ తమ తమ హృదయాలలో తమ ధ్వనితో చెప్తున్నారు. బాప్‌దాదా ఇంతమంది పిల్లల రెస్పాన్స్‌ని విని, హృదయపూర్వక ప్రేమను చూసి ఎంతగానో హర్షిస్తున్నారు. ఈ విషయమైతే ఈ సంగఠనలో బాబా గురించి పిల్లలకు తెలుసు, పిల్లల గురించి బాబాకు తెలుసు. ఇరువురూ వాహ్ వాహ్ వాహ్ అని అంటున్నారు. బాబా ఇది విని పిల్లలకు రెస్పాన్స్ ఇస్తున్నారు. ప్రతి క్షణం పిల్లలు తమ నోటినుండి వాహ్ బాబా, వాహ్ నా బాబా, వాహ్ ప్రియమైన బాబా, వాహ్ హృదయంలో ఇముడ్చుకునే బాబా అని నోటినుండి పాడుతున్నారు. మీ ప్రేమ మీకే తెలుసు మరియు నాకు తెలుసు. ప్రతి ఒక్కరి ముఖాన్ని ఒకవేళ మీరు వచ్చి చూస్తే అందరి ముఖాలు మెజారిటీ చాలా సమయం నుండి ప్రేమలో మునిగి ఉన్నట్లుగా కనిపిస్తున్నాయి. పిల్లలు మనసులో వాహ్ వాహ్ వాహ్ అని అంటున్నారు. వాహ్ వాహ్ అన్న మాట పిల్లలందరి హృదయం నుండి వినిపిస్తుంది. అందరి హృదయాలలో ఎవరున్నారు? ఏమంటారు? నా బాబా, మధురమైన బాబా, ప్రియమైన బాబా.  బాబా హృదయంలో ఎవరున్నారు? కేవలం ఇప్పుడైతే నావి అనుకున్న మధురమైన రెండు మాటలను గుర్తుంచుకోండి. మధురమైన బాబా, నా బాబా. పిల్లలందరి హృదయాలలో చూస్తే ఆ హృదయంలో ఎవరున్నారు? నా బాబా. ప్రతి ఒక్కరి హృదయంలో నా బాబా, నా బాబా ఉన్నారు ఎందుకంటే  బాబా మరియు పిల్లల ఈ ప్రేమ అలౌకికమైన ప్రేమ, ఇది పూర్తి కల్పంలో ఈ జన్మలోనే అనుభవం చేసుకునేది. మరి చెప్పండి, అందరి హృదయాలలో ఎవరున్నారు? నా బాబా. అందరి ముఖాలు ఎంతటి చిరునవ్వుతో ఉన్నాయి! బాప్‌దాదా అయితే ముందు నుండి చూస్తున్నారు. పిల్లలు ప్రతి ఒక్కరూ మనసుతో నా బాబా అంటూ ఎంతగా మునిగిపోతున్నారంటే బాబా మరియు పిల్లల మిలనపు చిత్రము సదా కోసం అందరి మనసులలో ముద్ర పడిపోతుంది.

అందరి మనసులలో బాబా స్మృతి ఉంది, ఇప్పుడు ఇందులో అయితే పాస్ అయ్యారు. ఎప్పుడైనా ఏదైనా లెక్కాచారం కారణంగా మర్చిపోయినా, కొంచెం మర్చిపోయినా కానీ మెజారిటీ పిల్లలలో నా బాబా అన్నది ఎంతగా పక్కా అయిపోయిందంటే నడుస్తూ తిరుగుతూ నా బాబా, నా బాబా అన్నది మర్చిపోవడం లేదు. బాబాకు కూడా ఏమి గుర్తుంటుంది? నా పిల్లలు. గుర్తుంటుంది కదా. అందరి హృదయాలలో ఎవరున్నారు? పక్కా, పక్కా? ఇక్కడ అద్భుతమేమిటంటే పిల్లల హృదయంలో బాబా ఉన్నారు, మామూలుగా అయితే జీవిత భాగస్వామి గుర్తుంటారు కానీ ఇక్కడ అందరూ తమ హృదయాన్ని ప్రశ్నించుకుంటే, హృదయంలో ఎవరున్నారు? నా బాబా అని అంటారు. ప్రతి పనీ చేస్తూ కూడా బాబా మాటలే గుర్తుంటాయి. రోజంతటిలో చూసుకోండి, పనులు చేసుకుంటూ ఎవరి స్మృతి ఉంటుంది? ఎవరిని కాపీ చేస్తారు? సాకారంలో ఏమి కనిపిస్తుంది? బాబా హృదయంలో నేను, నా హృదయంలో బాబా. అలాగే కదా! చేతులెత్తండి. అలాగేనా? పక్కా? పనులు చేసుకుంటూ మర్చిపోతుంటాము అని అంటారు కానీ ఇక్కడ మర్చిపోయామన్న మాటే ఉండదు. బాబా హృదయంలో ఎవరున్నారు? నా పిల్లలు. ఈ సంబంధం సంగమయుగపు బహుమతి. అచ్ఛా.

ఈరోజు అందరి మిలనము జరిగింది. ఇప్పుడు ఈ మిలనము సదా గుర్తుంటుంది, ఆత్మ-పరమాత్మల మిలనము సాధారణమైనది కాదు. మీ హృదయంలో ఎవరున్నారు అని ఎవరిని అడిగినా ఏమని చెప్తారు? అందరూ నా బాబా అనే అంటారు. ఎంతటి గాఢమైన ప్రేమ.

**సేవ టర్న్ - ఈస్టర్న్ జోన్** (బెంగాల్, బీహార్, ఒరిస్సా, అస్సాం, నేపాల్ మరియు తమిళనాడు నుండి 21వేలమంది వచ్చారు):- బాబా కూడా ఈ మిలనాన్ని మర్చిపోలేరు. బాబాకు సమయం లభించినప్పుడల్లా హృదయంలో ఎవరుంటారు? నా పిల్లలు, గారాల పిల్లలు. పిల్లలకు సమయం లభిస్తే నా బాబా. అంతే కదా! అలాగే అయితే చేతులెత్తండి. మర్చిపోయే విషయమే లేదు. ఎంతగా మర్చిపోవాలని ప్రయత్నం చేసినా కానీ మర్చిపోయి కూడా మర్చిపోలేరు. (అందరూ లేచి నిల్చున్నారు) చాలామంది ఉన్నారు. తమ టర్న్‌లో సేవకు మంచిగా వచ్చారు. బాబాపై మరియు యజ్ఞ సేవపై అందరికీ ప్రేమ ఉంది. ఎందుకంటే సేవ మరియు మిలనము రెండూ ఒకేసారి జరిగిపోతాయి.

**నేపాల్ నుండి 2500 మంది వచ్చారు:-** అక్కయ్యలు కూడా చేతులెత్తండి. మంచిది. బాప్‌దాదాను పిల్లలెవరైనా దగ్గరగా కలవకపోతే గుర్తుంటుంది కదా కావున ఈ మిలనపు పద్ధతి మంచిగా ఉంది. మరి అందరూ సంతోషంగా ఉన్నారా? సంతోషంగా ఉన్నట్లయితే రెండ్రెండు చేతులెత్తండి. ఒకవేళ సంతోషంగా ఉంటే?

**తమిళనాడు నుండి 4500 మంది వచ్చారు:-** చాలామంది వచ్చారు, అభినందనలు, అభినందనలు. మంచిది. రెస్పాన్స్ బాగుంది.

**డబుల్ విదేశీయులు 1200 మంది వచ్చారు:-** ఇంతమంది బ్రాహ్మణులకు ఛాన్స్ లభించడం కూడా చాలా అదృష్టం. ఎక్కడెక్కడి నుండో వస్తారు, ఎంతో ఉత్సాహంతో వస్తారు. బాప్‌దాదాకు పిల్లలు ఒక్కొక్కరినీ చూసి చాలా సంతోషంగా అనిపిస్తుంది మరియు ఒక్కొక్కరికీ సేవలో వచ్చినందుకు అభినందనలు కూడా తెలుపుతున్నారు. చాలా మంచిది.

పిల్లలందరూ టర్న్ బై టర్న్ సేవలో రావడం బాప్‌దాదాకు చాలా బాగా నచ్చింది. ప్రతి గ్రూపువారు యజ్ఞ సేవను ఎంతో ప్రేమగా చేస్తున్నారు, చేసారు మరియు ఇప్పుడు కూడా చేస్తున్నారు. ప్రతి గ్రూపుకు బాప్‌దాదా మనస్ఫూర్తిగా రిటర్న్ ఇస్తున్నారు. ఆలోచిస్తే ఈ యజ్ఞం ఎవరిది? ఈ యజ్ఞము ప్రతి ఒక్క యజ్ఞ నివాసిది. మీ అందరి అసలైన ఇల్లు ఎక్కడుంది? ఇదే కదా! మీరు ఎక్కడి నుండి వచ్చారు అని అంటే ఏమని చెప్తారు? ఆబూకు చెందినవారిమి అనే చెప్తారు కదా. ఎక్కడి వారైనా కానీ వారు ఎక్కడివారు? మరి అందరూ సీజన్‌లో తమ తమ పాత్రలో మంచి సహయోగాన్ని ఇచ్చారు, సేవను పూర్తి చేసారు, ఇందుకు బాప్‌దాదా పిల్లలు ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా అభినందనలు ఇస్తున్నారు.

**దాదీ జానకిగారితో:-** యజ్ఞంలో వీరు ఒక ఉదాహరణ. అనారోగ్యంగా ఉన్నాకానీ హాజరయ్యారు. ఒకవేళ దాదీ క్లాసులోకి రాకపోతే ఖాళీ ఖాళీగా అనిపిస్తుంది. (దాదీకి గుల్జార్ దాదీ డాక్టరు, సమయానికి మంచిగా చేసేస్తారు) ఎవరు చేసినా కానీ ధైర్యమైతే దాదీదే కదా. మంచిది. చూడండి, మా దాదీ, మా దాదీ అని అందరి దృష్టి ఉంది. నా బాబా అన్నట్లుగా నా దాదీ అంటారు.

**మోహిని అక్కయ్య:-** (హాస్పిటల్ యాత్ర చేసి వచ్చారు) ఇప్పుడైతే వచ్చేసారు. అభినందనలు. రోజూ ఏదో కొంచెం అవుతూ ఉంటుంది, అవుతున్నా కానీ సమయానికి తయారవుతున్నారు, మంచిది. చేరుకుంటున్నారు. అభినందనలు, అభినందనలు. మంచిది. ధైర్యం ఉంది.

**న్యూయార్క్ మోహినీ అక్కయ్య స్మృతిని పంపారు:-** మంచి ధైర్యాన్ని పెట్టారు. సమయం పట్టింది కానీ ధైర్యాన్ని ఉంచి తమను సురక్షితం చేసుకున్నారు. (ఇప్పుడు బాగైపోతారా) ఇప్పుడు అయిపోతారు. బాబా స్మృతి ఏమిటి, అందరి స్మృతి ఉంది.

**నిర్వైర్ అన్నయ్య:-** ఇప్పుడిక హాస్పిటల్‌ను విడిచిపెట్టారు కదా. ఇప్పుడిక మళ్ళీ హాస్పిటల్ వెళ్ళరు కదా (4 రోజుల కోసం వెళ్తాము) నాలుగు రోజుల తర్వాత సమాప్తము. నాలుగు రోజుల తర్వాత బాగైపోతారు. మంచిది. ఇప్పుడు అందరూ ఒ.కెగా ఉన్న రోజును జరుపుకుందాము. ఏదో ఒక కారణంతో జరుగుతుంది.

**బృజ్‌మోహన్ అన్నయ్య:-** వీరు కూడా మంచిగా అయిపోయారు. (రమేష్ అన్నయ్యతో) ముగ్గురు అన్నయ్యలు మంచిగా ఉన్నారు కదా!

**వీడ్కోలు సమయంలో:-** (బాప్‌దాదా మైక్ పెట్టేందుకు అనుమతిని ఇవ్వలేదు కానీ ఈ మహావాక్యాలను ఉచ్ఛరించారు):- పాత విషయాలను మర్చిపోండి, పాస్ట్ ఈజ్ పాస్ట్. పాత విషయాలు ముందుకు వస్తే బాబా గుర్తుకు రారు. ఇప్పుడు ఒక్క శివబాబానే గుర్తు చెయ్యండి. ఇప్పుడు చాలా శక్తిశాలి యోగం యొక్క అవసరం ఉంది, అన్ని వైపుల ఈ విషయాన్ని చెప్పండి. అన్ని పాత విషయాలను తొలగించి ఒక్క బాబా యోగంతో శక్తిశాలి వాతావరణాన్ని తయారు చెయ్యండి మరియు కొత్త సేవ కోసం ప్లాన్ చెయ్యండి. ఏదైనా సేవ ప్రోగ్రామ్ తయారు అయినప్పుడు అందులో వేర్వేరుగా అయితే ఆ సేవలో సఫలత లభించదు. సంగఠన శక్తితోటే సేవ ప్లాన్‌లో సఫలత లభిస్తుంది, ఇప్పుడు 10 నిమిషాలు మంచిగా సైలెన్సును అనుభవం చెయ్యండి, యోగం చెయ్యండి. అచ్ఛా.

ప్రాణప్రదమైన అవ్యక్త బాప్‌దాదాకు అతి గారాల పిల్లలు, సదా అవ్యక్త స్థితిలో ఉండి అవ్యక్త మిలనాన్ని అనుభవం చేసుకునేవారు, సాకార సో అవ్యక్త పాలనను అనుభవం చేసుకునే నిమిత్త టీచర్లు మరియు సర్వ బ్రాహ్మణ కులభూషణ సోదరసోదరీలు,

ఈశ్వరీయ స్నేహ సంపన్న మధుర స్మృతిని స్వీకరించండి.

తర్వాత సమాచారము - డ్రామాలో ముందుగానే తయారై ఉన్న నిర్ధారణ ప్రమాణంగా బాప్‌దాదా రథం దాదీ గుల్జార్‌గారి ఆరోగ్యం వార్షిక మీటింగ్ సమయంలో సరిగా లేని కారణంగా చికిత్స కోసం ముంబయికి తీసుకెళ్ళడం జరిగింది. కొంత సమయం ఆసుపత్రిలో ఉన్న తర్వాత ఇప్పుడు దాదీగారు పార్లీ సేవాకేంద్రంలో ఆరోగ్యాన్ని పుంజుకుంటున్నారు. శరీరం కొంచెం బలహీనంగా ఉన్న కారణంగా సాకార రూపంలో దాదీగారు మధువనానికి చేరుకోలేకపోయారు, ఇది ఈ సీజన్‌లో బాప్‌దాదా యొక్క చివరి టర్న్, అందుకని 25 వేలమంది సోదరసోదరీలు బాప్‌దాదా మిలనము కోసం చేరుకుని ఉన్నారు. మహారాష్ట్ర మరియు ఆంధ్రవారి సేవ టర్న్. కావున అవ్యక్త మిలనపు అనుభవాల కోసం 9వ తారీఖు రాత్రి 11 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు అందరూ అఖండ భట్టీ చేసారు. తర్వాత ఉదయం నుండే అందరూ విశేషంగా అంతర్ముఖులుగా అయ్యి అవ్యక్త వతనము యొక్క షికారు చేసి మధ్యాహ్నం 2 గంటల నుండే డైమండ్ హాలుకు చేరుకోవడం ప్రారంభించారు.

సాయంత్రం 6.00 నుండి 8.00 గంటల వరకు శక్తిశాలి యోగ తపస్య మధ్యన అవ్యక్త మిలనపు విధి అనుసారంగా సూర్య అన్నయ్యగారు క్లాస్ చేయించారు. 6.30 నుండి 7.30 గంటల వరకు అందరూ వీడియో ద్వారా అవ్యక్త మిలనము, శక్తిశాలి దృష్టి మరియు వరదానాల దివ్య అనుభూతులను చేసుకున్నారు. ఆ తర్వాత దాదీ జానకిగారు, దాదీ రతన్‌మోహినిగారు మరియు ముఖ్య సోదరులు, పెద్దక్కయ్యలు స్టేజిమీదకు వచ్చారు, ముందుగా బాప్‌దాదాకు భోగ్‌ను స్వీకరింపజెయ్యడం జరిగింది. తర్వాత గుల్జార్ దాదీగారు బాప్‌దాదాకు పార్లాలో భోగ్‌ను స్వీకరింపజేసారు, అవ్యక్త బాప్‌దాదా దాదీగారి శరీరంలోకి విచ్చేసారు మరియు మధుర మహావాక్యాలను ఉచ్చరించారు. నిర్వైర్ అన్నయ్యగారు కూడా అందరినీ కలిసారు. ఆ మహావాక్యాలను మీ వద్దకు పంపుతున్నాము, అలాగే 10వ తారీఖు మురళి మీ వద్దకు పంపించడం జరగలేదు కనుక బాప్‌దాదా అవతరణ సమయంలో వీడియో ద్వారా చూపించబడ్డ అవ్యక్త మురళిని పంపుతున్నాము, అందరినీ రిఫ్రెష్ చెయ్యగలరు.

**అవ్యక్త బాప్‌దాదా మిలనము మరియు మధుర మహావాక్యాలు**

తమ స్వ స్వరూపంలో, భవిష్య స్వరూపంలో మరియు సంగమ మహా స్వరూపంలో, మూడింటి రూపాల గురించి తెలుసు కదా? మరియు సదా మూడు స్వరూపాలు ఒక్క సెకండులో మీ ముందుకు వస్తున్నాయా? ఈ సమయంలో బాప్‌దాదా పిల్లల వర్తమాన బ్రాహ్మణ స్వరూప మహిమను చూస్తున్నారు. ప్రతి ఒక్కరి మహిమ గొప్పది ఎందుకంటే పూర్తి కల్పంలో అందరికన్నా భాగ్యశాలి స్వరూపం ఇప్పుడు ఈ సంగమయుగ సమయానిది. సంగమయుగ భాగ్యాన్ని ప్రతి ఒక్కరూ అనుభవం చేసుకుంటున్నారు. వాహ్ సంగమయుగ వరదానీ సమయము వాహ్! సరేనా. బాప్‌దాదా అయితే చూస్తున్నారు, పిల్లలు ప్రతి ఒక్కరూ తమ భవిష్య స్వరూపాన్ని తెలుసుకుని సంతోషిస్తున్నారు. మంచిది.

**దాదీ జానకిగారు గుల్జార్ దాదీగారికి మరియు పార్లా నివాసులకు చాలా-చాలా ప్రియస్మృతులను మరియు అభినందనలను అందించారు**

డ్రామాలో ఏది జరుగుతందో అది మంచిది. అందరూ సంతోషంగా బాబాను కలిసారు. ఏమీ మిస్ అవ్వలేదు కదా! ఎందుకంటే బాబా మరియు పిల్లలైన మనమందరమూ కలిసి కూర్చున్నాము. అందరూ బాబానుండి దృష్టి తీసుకున్నారు. దాదీ ఎల్లప్పుడూ మమ్మల్ని తమతోపాటు సభలోకి తీసుకువచ్చేవారు. ఈరోజు మిస్ అవుతున్నాము. ఈరోజు దాదీ పార్లాలో ఉన్నారు, మనందరినీ బాప్‌దాదాతో కలిపించారు, అందరూ చాలా-చాలా సంతోషంగా ఉన్నారు. డ్రామా అన్నది ఎటువంటి జ్ఞానమంటే అది మనల్ని శాంతపరుస్తుంది. ఇప్పుడు అందరూ సంతోషంగా ఉన్నారు కదా. అందరికీ బాబా భాసన వచ్చింది కదా. భాసన మరియు భావన, మనకు బాబా మిలనము యొక్క భాసన కావాలి, ఆ మిలనపు భాసన మిస్ అవ్వలేదు. మనం బాబా పిల్లలం, బాబా మనందరినీ ఎక్కడ కూర్చోబెట్టారు! బాబా సూక్ష్మంగా మనకు

ఎంతో సకాశ్‌ను ఇచ్చారు. బాబా సకాశ్ మనందరికీ లభిస్తుంది. బాబాకు మనపై ఎంత ప్రేమ ఉంది!

**పార్లాలో నిర్వైర్ అన్నయ్య బాప్‌దాదాకు పుష్పగుచ్ఛాన్ని ఇచ్చారు:-** (బాప్‌దాదా నిర్వైర్ అన్నయ్య మస్తకంపై చేయి పెట్టారు)

బాప్‌దాదా ఎంతో స్నేహంతో అందరికీ పండును చూపిస్తూ, ఈ పండు మీ నోటిలోకి వస్తుందని అనుభవం చెయ్యమని చెప్పారు. బాప్‌దాదాకు పిల్లలు ప్రతి ఒక్కరూ ప్రియమైనవారు. ముందు నంబరులో సోదరీలు లేక సోదరులు అని ఏమీ లేదు. ఎవరి హృదయంలో అయితే బాబా ఉన్నారో వారి హృదయంలో బాబా ఉన్నారు, బాబా హృదయంలో వారు ఉన్నారు.

నిర్వైర్ అన్నయ్య అందరికీ స్మృతిని అందిస్తూ ఇలా అన్నారు – ఈరోజు విశేషంగా బాప్‌దాదా మిలన దివసము. దేశవిదేశాల సోదరసోదరీలైన మనమంతా ప్రత్యేకంగా సమ్ముఖానికి వచ్చి ఉన్నాము. బాప్‌దాదా మనందరి ఆశను పూర్తి చేస్తారు, మనందరినీ కలుసుకోవడానికి సమ్ముఖానికి చేరుకున్నారు. ఇందుకు మీ అందరికీ అభినందనలు, అభినందనలు. బాప్‌దాదా రాక ద్వారా బ్రాహ్మణ పిల్లల నిశ్చయం మరింత పరిపక్వమవుతుంది. బాప్‌దాదా ఈ సంగమయుగంలో తమ రథం ద్వారా మనకు ఎప్పుడూ తోడుగా ఉంటారు. మనం జ్ఞాన రత్నాలతో మరియు ధారణలతో మన ఒడిని నింపుకుని, విశ్వ మహారాజు మహారాణి యొక్క భవిష్య కిరీటాన్ని ధరిద్దాం, బాప్‌దాదాయే స్వయంగా మనందరికీ ఈ కిరీటాన్ని తొడుగుతారు.

**యోగిని అక్కయ్య:-** డ్రామానుసారంగా మేము చాలా సంతోషంగా ఉన్నాము. పార్లాలో కూర్చున్నప్పటికీ డైమండ్ హాలులో ఉన్నట్లుగానే మాకు అనిపిస్తుంది. మనతోపాటు దేశవిదేశాల నుండి విచ్చేసిన సోదరసోదరీలు, టీచర్ అక్కయ్యలు ఉన్నారు. ఈరోజు బాప్‌దాదా అందరికీ ప్రేమతో నిండిన దృష్టిని ఇచ్చి వరదానాలతో అందరి ఒడిని నింపారు.

మన నీలూ అక్కయ్య కూడా బాప్‌దాదా రథానికి ఎంతో ప్రేమగా సేవ చేస్తున్నారు మరియు మన నిర్వైర్ అన్నయ్యగారు కూడా మనతో ఉన్నారు, మాకు చాలా సంతోషంగా ఉంది, నిర్వైర్ అన్నయ్యగారి ఆరోగ్యం మెరుగవుతూ ఉంది.

**" ఏ పిల్లలైతే బాబా స్మృతిలో ఉంటారో వారు బాప్‌దాదా హృదయంలో ఇమిడి ఉంటారు, మన సత్యయుగ రాజ్యం ఇప్పుడిక వచ్చేస్తుంది అన్న సంతోషం అందరి హృదయాలలో ఉంది. అందరూ ఇటువంటి యుగాన్ని తీసుకురావడంలో బిజీగా ఉన్నారు "**

స్నేహి పిల్లలందరి ప్రియస్మృతులు బాప్‌దాదా వరకు చేరుకుంటున్నాయి. అందరి హృదయాలు నా బాబా అని పలుకుతున్నాయి, మరి బాప్‌దాదా ఏమని అంటున్నారు? నా పిల్లలు. ఈ కలయిక చాలా సుందరమైనది. హాల్‌ను చూస్తూ ఉంటే, హాల్‌లో ఉన్న పిల్లల అలంకారమును చూస్తుంటే బాప్‌దాదాకు సంతోషంగా ఉంది, హృదయంలో వాహ్ పిల్లలూ వాహ్ అనే వస్తుంది. ప్రతి ఒక్కరి ముఖంలో మిలనపు సంతోష అల కనిపిస్తుంది. ఈ మిలనము ఎంత విలువైనది! ప్రతి ఒక్కరి హృదయంలో మరియు బాప్‌దాదా హృదయంలో ఇదే వస్తుంది - వాహ్ నా పిల్లలూ వాహ్! పిల్లల హృదయాలలో ఏమని వస్తుంది? వాహ్ బాబా వాహ్! ఈ మిలనము కూడా ఎంత ప్రియమైనది. అందరి హృదయాలలో నా బాబా అన్న మాటే ఇమిడి ఉంది. మరి బాబా హృదయంలో ఏముంది? నా పిల్లలు. పిల్లలు ఒక్కొక్కరు, దూరంగా కూర్చుని ఉన్నా, దగ్గరగా ఉన్నాకానీ, ఎక్కడ కూర్చుని ఉన్నారు? ఈ సీట్‌పై కూర్చున్నారా? సీట్ ఎక్కడ లభించింది! బాప్‌దాదా హృదయంలో పిల్లలు ప్రతి ఒక్కరూ ఇమిడి ఉన్నారు. రెండు ధ్వనులు వినిపిస్తున్నాయి. ఒకటి, వాహ్ బాబా వాహ్! రెండవది, బాబా మాట - వాహ్ మధురమైన పిల్లలూ వాహ్! ప్రతి ఒక్కరూ హృదయంలో ఇముడ్చుకున్న తర్వాత సమ్ముఖంగా నయనాల ద్వారా చూస్తూ ఏ పాటను పాడుతున్నారు? అందరి హృదయాల నుండి ఒకటే మాట వెలువడుతుంది - నా బాబా మరియు బాబా నోటి నుండి ఏమని వెలువడుతుంది? నా పిల్లలు! తండ్రీ పిల్లల ఈ మిలనము ఎంతటి అద్భుతమైనది! బాబా కూడా ఎంతగానో హర్షిస్తున్నారు. ఇది కూడా తక్కువే, లేకపోతే ఇళ్ళల్లో కూడా ఎక్కడెక్కడ ఉన్నారో వారు మరియు ఇక్కడ స్థూలంగా హాల్‌లో ఉన్నవారు, ఈ తండ్రీ పిల్లల మిలనము ఎంతటి అతీతమైనది మరియు ప్రియమైనది! మెజారిటీ పిల్లలు బాబా హృదయంలో ఇమిడి ఉన్నారు. బాబా కూడా పిల్లలు ఒక్కొక్కరినీ చూసి, లాస్ట్‌లో కూర్చుని ఉన్నవారైనా కానీ అందరూ బాబా హృదయంలో ఇమిడి ఉన్నారు. బాబా కూడా పిల్లలను ఈ నయనాలతో చూసి ఎంతగానో సంతోషిస్తున్నారు వాహ్ పిల్లలూ వాహ్! పిల్లలు ఒక్కొక్కరూ బాబాకు కనుపాపల వంటివారు కనుక మీరంతా పరస్పరంలో కనుపాపలు అని టైటిల్ ఇచ్చుకుంటారు. ఎక్కడ ఉన్నాకానీ స్మృతి చేసే పిల్లల నయనాలలో బాబా నిండి ఉంటారు. బాబా హృదయంలో పిల్లలందరూ నిండి ఉన్నారు, స్మృతిలో ఎవరైతే ఉన్నారో వారు ఇమిడి ఉన్నారు. స్వయాన్ని బాబా హృదయంలో ఇమిడి ఉన్నట్లుగా చూసుకుంటున్నారు కదా. ఈ దృశ్యం కూడా సంగమయుగంలో విచిత్రమైన దృశ్యం, దీనిని ఇప్పుడు బాప్‌దాదా చూస్తున్నారు. ఇక్కడ హాల్‌లో ఈ కుర్చీలో కూర్చున్నప్పటికీ బాప్‌దాదా ఏమని అనుభవం చేసుకుంటున్నారు? అందరూ హృదయంలో నిండి ఉన్న హృదయ దీపాలు. బాప్‌దాదా కూడా ప్రతి దీపాన్ని చూసి ఎంతగానో సంతోషిస్తున్నారు. వాహ్ పిల్లలూ వాహ్! బాబా కూడా పిల్లలు లేనిదే ఉండలేరు. పిల్లలు కూడా బాబాను సమ్ముఖంలో కలుసుకుని చాలా-చాలా అనుభవం చేసుకుంటారు. ఇప్పుడు కూడా అనుభవం చేసుకుంటున్నారు. అందరి హృదయాలలో ఎవరున్నారు? అందరూ ఏమంటారు? నా బాబా. మరి బాబా హృదయంలో ఎవరున్నారు? నా పిల్లలు. తండ్రీ పిల్లల ఈ హృదయ మిలనము ఈ సంగమంలోనే ప్రాప్తిస్తుంది. మరి అందరి హృదయాలలో ఎవరున్నారు? నా బాబా. బాబా హృదయంలో ఎవరున్నారు? మధురమైన పిల్లలు. ప్రతి ఒక్కరూ తమ యథాశక్తితో అనుభవం చేసుకుంటున్నారు. ఇరువైపుల హృదయాలలో ఎవరున్నారు? నా బాబా. బాబా హృదయంలో ఎవరున్నారు? నా పిల్లలు. ఈ అద్భుతమైన మిలనాన్ని పిల్లలైన మీరే జరుపుకోగలరు. నా బాబా మరియు బాబా హృదయంలో ఎవరున్నారు? నా పిల్లలు, ఈ మిలనము ఈ సంగమయుగంలోనే జరుగుతుంది. చూడండి, ఎక్కడెక్కడి నుండో వచ్చారు. అందరి హృదయాలు ఏమని పలుకుతున్నాయి! నా బాబా. మరి బాబా హృదయం ఏమంటుంది? నా పిల్లలు, ప్రియమైన పిల్లలు. ఇప్పుడు ఎలాగైతే పిల్లలైన మీ అందరి హృదయాలలో బాబా నిండి ఉన్నారో అలాగే అందరి హృదయాలలోకి బాబా రావాలి, ఈ పురుషార్థం పిల్లలు చేస్తున్నారు కూడా. పిల్లల పురుషార్థాన్ని చూసి బాబా కూడా సంతోషిస్తున్నారు ఎందుకంటే ఎక్కడ బాబా ఉంటారో అక్కడ మరే ఇతర విషయాలు రాలేవు. బాబా హృదయంలో పిల్లలు, పిల్లల హృదయంలో బాబా. ఈ అనుభవం ఉంది కదా! బాప్‌దాదా కూడా పిల్లలందరినీ చూసి సంతోషిస్తున్నారు. హృదయంనుండి ఏమని వెలువడుతుంది? వాహ్ పిల్లలూ వాహ్! ఇప్పుడు అందరి హృదయాలలో ఎవరున్నారు? నా బాబా. బాబా హృదయంలో ఎవరున్నారు? వాహ్ పిల్లలూ వాహ్! హాల్ పూర్తి దృశ్యాన్ని చూసి బాప్‌దాదా హర్షితులవుతున్నారు.

**(బాబా, మీతో మిలనమును జరుపుకోవటానికి 20వేల మంది సోదరీసోదరులు వచ్చారు. డబుల్ విదేశీయులు 60 దేశాల నుండి 700 మంది వచ్చారు. సేవ టర్న్-రాజస్థాన్‌వారు 4000 మంది , పంజాబ్ వారు 10,000 మంది వచ్చారు)** ఇప్పుడు సత్యయుగాన్ని తీసుకువచ్చే ఆధారము పిల్లలైన మీ మీదే ఉంది. పిల్లలు ప్రతి ఒక్కరూ ఈ సేవలోనే ఉన్నారు. ఇటువంటి యుగాన్ని తీసుకురావడంలో పిల్లలు బిజీగా ఉండటాన్ని చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఆ యుగాన్ని తీసుకురావడానికి లోలోపలే ఎంతో పురుషార్థాన్ని చేస్తున్నారు. పిల్లల పురుషార్థాన్ని కూడా బాప్‌దాదా చెక్ చేస్తారు. మన యుగం చాలా త్వరగా రావాలి అన్న ధునిలోనే మెజారిటీవారు ఉన్నారు. వస్తూ ఉంది, మీ అందరి పురుషార్థాన్ని బాప్‌దాదా చూస్తున్నారు, కానీ సదా ఉండటం లేదు. కొంచెం సదాగా మారితే ఈ కళ్ళతో చూస్తారు. మీ కోసమే కదా ఈ యుగము. యుగ పరివర్తనకు మీరే పురుషార్థం చేస్తున్నారు మరియు సఫలత కూడా ఉంది. మన యుగం ఇక వచ్చేస్తుంది అన్న ఉల్లాసం అందరి హృదయాలలో ఉంది. అది మన యుగము, మన యుగాన్ని తీసుకువస్తున్నాము. మరియు జరగాల్సిందే, ఇది కూడా గ్యారంటీ. బాప్‌దాదా కూడా హోవన్‌హార్ పిల్లలును చూసి సంతోషిస్తున్నారు. ఏమని పాట పాడుతున్నారు? వాహ్ పిల్లలూ వాహ్! ప్రతి ఒక్కరి ముఖంలో వారి భవిష్యత్తు స్పష్టంగా కనిపిస్తుంది, తోడు మరియు సమయం కూడా ఉన్నాయి, ఇప్పుడు మనం మన వతనానికి వెళ్తాము. అందరి హృదయాలలో తమ వతనము మెదులుతుంది కదా! కేవలం ఎదురుగానే నిల్చుని ఉంది. మన యుగం రాబోతుంది.

సంతోషంగా ఉంది కదా!

**డబుల్ విదేశీ సోదరీసోదరులతో:-** ఇది కూడా బాగుంది, ఇలా చేస్తే కలుసుకునే అవకాశం అందరికీ లభిస్తుంది. మరి స్పెషల్‌గా ఒక్కొక్క జోన్‌కు వేర్వేరు టర్న్‌లు లభించి ఉన్నాయి. బాప్‌దాదా కూడా పిల్లలను చూసి సంతోషిస్తున్నారు వాహ్ నా పిల్లలూ వాహ్! విదేశీయులకు కూడా తమ ఈ దేశం ప్రియంగా అనిపిస్తుంది. ఇక్కడకు వచ్చినప్పుడు వారి అనుభవాలను వినిపిస్తుంటారు, తమ అసలైన స్థానానికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందంటారు. బాబా కూడా ఇటువంటి పిల్లలను చూసి సంతోషిస్తారు. అందరూ సంతోషంగా ఉన్నారు. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు సంతోషంగా ఉంటారు! ఒక అవగాహనతో తండ్రీ పిల్లల మిలనము జరిగేది ఈ సమయంలోనే. పిల్లలు కూడా సంతోషిస్తున్నారు మరియు బాబా కూడా సంతోషిస్తున్నారు వాహ్! పూర్తి స్మృతి వస్తుంది. పూర్తి చక్రం గుర్తుకు వస్తుంది. ఇప్పుడైతే ఇక కొద్ది సమయం మాత్రమే ఉంది సత్యయుగం రావడానికి, దీనిని మన యుగం అని అంటాము, ఇప్పుడు ఇతరుల యుగంలో మిలనాన్ని జరుపుకుంటున్నాము. మన యుగం ఖచ్చితంగా వచ్చింది అని మీకు పక్కాగా గుర్తుంది. మధువనానికి వచ్చినప్పుడైతే సంతోషంగానే ఉంటారు, మధువనానికి వచ్చినప్పుడు ప్రత్యేకంగా సంతోషం ఉంటుంది. ఇక్కడే మనం రాజ్యం చెయ్యాల్సి ఉంది. ఇప్పుడు తపస్సు చేస్తున్నాము, ఇక్కడే రాజ్యం చెయ్యాల్సి ఉంది. ఇది మన రాజ్య స్థానము మరియు సేవా స్థనము కూడా అన్న భాసన వస్తుంది కదా! తమ రాజ్య స్థానమును చూసి సంతోషంగా ఉంది కదా. మన రాజ్యం ఇక్కడే ఉండింది, ఇది ఇప్పుడిక వచ్చేస్తుంది. ఇటువంటి సహజ యోగము, రాజయోగము పూర్తి కల్పములోనే ఉండదు. మీరే నిమిత్తులు, మీ అనుభవాన్ని మళ్ళీ తిరిగి అనుభవం చేసుకుంటున్నారు.

చూడండి, ఈ సమయం ఎంతో విలువైనది, మాకు రాజ్య భాగ్యం లభిస్తుంది అని గుర్తిస్తున్నారు. మేము ఒకప్పుడు ఎలా ఉన్నాము, మళ్ళీ ఎలా అవ్వనున్నాము! నషా ఉంది, సంతోషం ఉంది మరియు మనమే అవ్వబోతున్నాము. సంతోషంగా ఉంది కదా! సంతోషంగా ఉన్నట్లయితే చేతులెత్తండి. చూడండి ఎంత సంతోషం ఉందో, ఎందుకంటే మన యుగం రాబోతుంది. చూడండి, ఇక్కడంతా మాతలు కనిపిస్తున్నారు. మాతలు ఎంతో సంతోషిస్తున్నారు, వాహ్ మా యుగం వచ్చేసింది, మా యుగం వచ్చేసింది. మీరొక్కరే ఉండరు, యుగల్స్ కూడా ఉంటారు. రాజ్యం చేస్తారు కదా! మరి రాజ్యం ఒంటరిగా చేస్తారా! రాజ్యంలో అయితే ఇద్దరూ ఉంటారు కదా. మా రాజ్యం వచ్చేస్తుంది అన్న సంతోషం ఉంది. బాబా వచ్చిందే రాజ్యాన్ని ఇవ్వడానికి. అందరికీ కూడా చాలా సంతోషంగా ఉంది. ఇప్పుడిక మన రాజ్యం ఉంటుంది. మన రాజ్యం. నషా ఎంత ఉంది! రాజ్యపు సంతోషం ఎంత ఉంది! మన రాజ్యం వచ్చేసినట్లే. ఎంత సంతోషం! చెప్పండి. ఎలా చెప్తారు. చప్పట్లు కొట్టండి. చప్పట్ల శబ్దం ఎలా ఉందో చూడండి. వాహ్! అందరి ముఖాలు చూడండి, ఎంతటి చిరునవ్వుతో ఉన్నాయంటే, మా రాజ్యం వచ్చేస్తుంది. సంతోషంగా ఉంది కదా అందరికీ. అందుకే చప్పట్లు కొట్టారు. ఇప్పుడిక దుఃఖంలో ఉండటం, ఏడవటం చెయ్యాల్సిన అవసరం లేదు. సంతోషపు రోజులు వచ్చేస్తున్నాయి, మన రాజ్యం వచ్చేసింది, మన రాజ్యం... నషా ఎంత ఉంది! ఇతరుల రాజ్యంలో చాలా సమయం ఉన్నారు, ఇప్పుడు మన రాజ్యం, సంతోషంగా ఉంది కదా. సోదరులకు సంతోషంగా ఉందా? సోదరీలకు ఉందా? చూడండి, నలువైపుల సంతోషాన్ని చూస్తుంటే చాలా బాగుంది. ఎవ్వరి మనసులలోనూ దుఃఖపు అల లేదు, సంతోషంగా ఉన్నారు. ఈ సంతోషానికి బాప్‌దాదా కూడా మీ అందరికీ చాలా-చాలా-చాలా అభినందనలు తెలుపుతున్నారు.

**దాదీ జానకిగారు బాప్‌దాదాను కౌగిలించుకున్నారు:-** మేము కూడా కలుసుకోవాలి అని అందరూ అనుకుంటున్నారు. కానీ బాబా హృదయంలో అందరూ ఇమిడి ఉన్నారు. ఒక్కొక్కరూ, ఒక్కొక్కరూ బాబా హృదయంలో ఇమిడి ఉన్నారు.

**మోహినీ అక్కయ్యతో:-** అంతా మంచిగా ఉంది కదా! (మీ వరదానాలతో మంచిగా ఉంది) వరదానాలైతే ఉండనే ఉన్నాయి. బాప్‌దాదా ఏమి చేస్తున్నారు! వరదానాలతోటే నడిపిస్తున్నారు ఎందుకంటే ఇక్కడ ఉండలేరు కనుక వరదానాలతో నడిపిస్తున్నారు. అందరూ సంతోషంగా ఉన్నారు కదా! చాలా సంతోషం. అందరూ సంతోషంగా ఉన్నారు. ముఖం కనిపిస్తుంది. సేవలో ఆనందంగా ఉన్నారని అందరి ముఖాలలో కనిపిస్తుంది. కొద్ది సమయం సేవ కోసం లభించింది, ఎక్కువ సమయం కాదు.

(ముగ్గురు అన్నయ్యలు బాప్‌దాదాకు పుష్పగుచ్ఛాలను ఇచ్చారు) ముగ్గురూ నిల్చోండి. మంచిగా జరుగుతుంది కదా! (అందరి ఆరోగ్యాలు సరిగా లేవు) అది కూడా సంతోషంతో సరిగా అయిపోతుంది. అయినా చూడండి, వాయుమండలం యొక్క వ్యత్యాసం ఉంటుంది కదా. అక్కడ, ఇక్కడ ఉండటంలో ఆరోగ్యంలో తేడా అయితే కనిపిస్తుంది కదా. అందరి ఆరోగ్యాలు బాగున్నాయి. అనారోగ్యంగా ఎవ్వరూ లేరు, అందరూ బాగున్నారు, ఎవ్వరూ అనారోగ్యంగా లేరు. సంతోషంగా ఉంటే అనారోగ్యంగా లేనట్లే. అందరూ సంతోషంగా ఉన్నారు కదా! చేతులెత్తండి. ఇది సంతోషమనే ఔషధము. ఇతర ఔషధాలు లభించినా లభించక పోయినా సంతోషమనే ఔషధం మంచిది. (ఇప్పుడు దాదీ జానకిగారు తమకు అనారోగ్యంగా ఉంటుంది అని అంటున్నారు) దాదీ జానకి కూడా అనారోగ్యంగా లేరు. ఇది వీరికి ఉన్న కొద్దిపాటి లెక్కాచారాలు, అది కూడా తొందరగా తీరిపోతాయి. మంచిగా సంభాళిస్తున్నారు కూడా మరియు ఆరోగ్యం కూడా బాగుంది. సంతోషంగా ఉండండి, ఇదే మందు. ఈ మందు అనారోగ్యాన్ని రానివ్వదు. ఆయుష్షు ప్రకారంగా, అనారోగ్యం ప్రకారంగా అందరూ ఆలోచిస్తారు కానీ వీరు నిశ్చింతగా ఉన్నారు. (దాదీ జానకి గారి 100 సంవత్సరాల సేవలు అన్న పుస్తకాన్ని విదేశీ సోదరీసోదరులు తయారు చేసారు, దీనిని బాప్‌దాదా విడుదలు చేసారు) మీరంతా కూడా మెజారిటీ 100 సంవత్సరాల వారు అయ్యి ఉంటారు. (పుస్తకం చూసి) చాలా బాగుంది.

ఇండోర్ ఓం ప్రకాశ్ అన్నయ్య, అమెరికా మోహినీ అక్కయ్య మరియు కటక్ కమలేశ్ అక్కయ్య ముగ్గురూ అనారోగ్యంగా ఉన్నారు, మీకు ఎంతో స్మృతిని అందించారు)

అనారోగ్యంగా ఉన్నవారికి, వారితోపాటు మీ అందరికీ కూడా చాలా చాలా ప్రియస్మృతులు మరియు సదా స్మృతి ఉంటుంది. అందరి మనసులలో బాబా, బాబా అని ఉంది. బాబా హృదయంలో ఎవరున్నారు! పిల్లలు.

**"ప్రభుప్రియుల సంగఠన కేవలం ఈ సంగమ మహా సమయంలోనే జరుగుతుంది, పిల్లలు ప్రతి ఒక్కరి హృదయంలో బాబా మరియు బాబా హృదయంలో ముద్దు పిల్లలు ఉన్నారు"**

ఈ రోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలను చూసి హర్షితులవుతున్నారు ఎందుకంటే పిల్లలందరూ బాబాను చూసి హర్షితులవుతూ మిలనాన్ని జరుపుకుంటున్నారు. తండ్రీ పిల్లల ఈ ఆత్మిక మిలనము ఎంత ప్రియంగా ఉంది! ఈ మిలనము అమరులుగా చేసే మిలనము. పిల్లలందరూ అమర భవ అనే వరదానాన్ని పొందారు. ఏమి జరిగినా కానీ పిల్లలు తండ్రినుండి మిలనము జరుపుకోవడంలో బిజీగా ఉంటారు. అందరి నోటి నుండి ఏమని వెలువడుతుంది? వాహ్ బాబా వాహ్! బాబా నోటి నుండి వస్తున్న మాటలు - వాహ్ నా ముద్దు పిల్లలు వాహ్! వాహ్! అందరి నోటి నుండి వాహ్! వాహ్! అన్న పాటే వినిపిస్తుంది. అందరి ముఖాలు వాహ్-వాహ్ పాటను పాడుతున్నాయి. అందుకు బాప్‌దాదా కూడా స్పందిస్తున్నారు - వాహ్ పిల్లలూ వాహ్! అందరి హృదయాల నుండి వచ్చే ధ్వని, దూరంగా ఉన్న పిల్లలు కావచ్చు దగ్గర ఉన్నవారు కావచ్చు, అందరి హృదయపు ధ్వని స్పందిస్తుంది, బాబా అంటారు వాహ్ పిల్లలూ వాహ్, పిల్లలంటారు - వాహ్ బాబా వాహ్! వాహ్ వాహ్ అన్న ఈ పాట మ్రోగుతుంది. అందరి ముఖాల నుండి ఆటోమేటిక్‌గా వాహ్ వాహ్ అనే వెలువడుతుంది. ఈనాటి అభినందన అందరి నోటినుండి వినిపిస్తుంది. వాహ్ బాబా వాహ్ అన్న ఒక్క సంతోషపు పాటనే అందరూ పాడుతున్నారు. బాబా నోటి నుండి వస్తున్న పాట - వాహ్ ముద్దు పిల్లలందరూ వాహ్! ఇప్పుడు పూర్తి సభ నుండి వస్తున్న హృదయపు ధ్వని - వాహ్ బాబా వాహ్! బాబా మాట - వాహ్ పిల్లలూ వాహ్! అందరూ వాహ్ వాహ్‌గా ఉన్నారు. పురుషార్థీలే అయి ఉండచ్చు, నంబరువారీగా కూడా ఉన్నారు కానీ అందరి హృదయపు ధ్వని ఒక్కటే - వాహ్ వాహ్! ఏమి ఆలోచిస్తున్నారు? వాహ్ వాహ్ చేస్తున్నారు. మీ అందరి హృదయపు ధ్వని వాహ్ వాహ్ కదా! వాహ్ ముద్దు పిల్లలూ వాహ్ అని బాబా అంటారు, వాహ్ బాబా వాహ్ అని పిల్లలు అంటారు. మరి అందరూ ఎవరు కూర్చున్నారు? ఎక్కడి నుండైనా వచ్చి ఉండవచ్చు, కానీ ఇది ఎవరి సంగఠన? నంబరువారీగా ఉన్నాకానీ తండ్రి పిల్లలు కనుక ఎలా అయితే తండ్రి వాహ్ వాహ్ అంటున్నారో, అలాగే అందరి హృదయాలలో ఏమని మ్రోగుతుంది? వాహ్ బాబా వాహ్! బాబా హృదయంలో ఏ పాట మ్రోగుతుంది? వాహ్ పిల్లలూ వాహ్! నంబరువారీగా ఉన్నప్పటికీ ప్రతి ఒక్కరి జీవిత లక్ష్యం ఏమిటి? విశ్వంలో ఒకవేళ వాహ్ వాహ్ సంగఠన చూడాలనుకుంటే ఎక్కడ కనిపిస్తుంది?

ఈరోజు, ఇక్కడ బాప్‌దాదా వాహ్ వాహ్ సంగఠనను చూస్తున్నారు. నంబరువారీగా ఉన్నప్పటికీ వాహ్ వాహ్‌గా ఉన్నారు. అందరూ ప్రభుప్రియులుగా ఉన్నారు. కనుక ఈ సంగఠన ప్రభుప్రియులది. ప్రతి ఒక్కరూ నంబరువారీగా ఉన్నప్పటికీ అందరి మూలాధారము ఒక్కరే. అందరి హృదయాల నుండి, నోటి నుండి ఏమని వెలువడుతుంది? వాహ్ బాబా వాహ్! బాబా నోటి నుండి ఏమని వెలువడుతుంది? వాహ్ ముద్దు పిల్లలూ వాహ్! కూర్చోవడంలో వెనుక ముందు కూర్చున్నా కానీ ప్రతి ఒక్కరూ బాబాకు ముద్దు పిల్లలే. బాబా కూడా పిల్లలు ప్రతి ఒక్కరినీ ఈ రూపంలోనే చూస్తున్నారు. అందరి హృదయాలలో ఎవరున్నారు? ఏమంటారు? వాహ్ వాహ్ బాబా. బాబా హృదయంలో ఎవరున్నారు? పిల్లలందరూ ఉన్నారు. నంబరు ఉన్నప్పటికీ అందరూ ముద్దు పిల్లలే.

ఈనాటి ఈ సంగఠనను ఏమని అందాము? ప్రతి ఒక్కరూ బాబాకు ముద్దు పిల్లలు. ఇలా అనుభవం చేసుకుంటున్నారు కదా! అందరి హృదయాలలో బాబా ఉన్నారన్న విషయం అందరి ముఖాల ద్వారా అనుభవం అవుతుంది. బాబా కూడా పిల్లలందరినీ చూసి చిరునవ్వుతో వాహ్ పిల్లలూ వాహ్! అని అంటున్నారు. ఈ మిలనము, ఈ సమయపు మిలనము ఎంతటి మహనీయమైనది! కల్పమంతటిలోకి మహాన్ సమయమంటే ఈ సమయమే, అందుకే సంగమయుగము మహాన్ యుగము అని గాయనం చేస్తారు. బాప్‌దాదా ఈ మహానత తోటే పిల్లలను కలుస్తున్నారు. పిల్లలేమో బాబా మహనీయులు అంటారు, బాబా ఏమని అంటారు? పిల్లలు ఎలాంటి వారైనా కానీ బాబాకు మాత్రం అతి ప్రియులు. నంబరువారీగా ఉన్నప్పటికీ బాబాకు పిల్లలు ప్రతి ఒక్కరూ ప్రియమైనవారు. బాబా ప్రేమ పిల్లలందరికీ అనుభవం ఉంది. ప్రేమతో ఏమంటారు? నా బాబా. బాబా ఏమంటారు? ఒక్కొక్కరినీ, నా సంతానం, నా పిల్లలు అంటారు. అందరూ ప్రియమైనవారు.

ఈరోజు మిలనము రోజు. పిల్లలు ఎంత మంది ఉన్నా, ఎక్కడున్నా, ఎలా ఉన్నా కానీ బాబాకు ప్రియమైనవారు. అంతే కదా? ప్రతి ఒక్కరూ బాబాకు ప్రియమైనవారు. చేతులెత్తండి. చూడండి, అందరి చేతులను ఇక్కడకు వచ్చి చూడండి. దాదీ, ఇక్కడకు వచ్చి చూడండి, అందరికీ ఎంత ప్రేమ ఉందో! ప్రేమతో కూడిన చేతులు అందరివీ లేస్తున్నాయి. ఇక్కడి నుండి కూడా చూస్తున్నారు. ఇక్కడ కూర్చుని కూడా చూడవచ్చు. ఎక్కడ చూసినా ఎవరు కూర్చుని ఉన్నారు? రండి, వచ్చి చూడండి, ఎంత ఆనందంగా ఉంటుందో చూడండి. బాబాకు ప్రియమైనవారు, గారాల పిల్లలు కూర్చుని ఉన్నారు కానీ ఎంత సాధారణంగా కూర్చుని ఉన్నారు. అందరూ బాబాకు ప్రియమైనవారే కదా! చేతులెత్తండి. అందరూ ఎలా చిరునవ్వులు చిందిస్తున్నారో ఈ దృశ్యాన్ని వచ్చి చూడండి. అందరి హృదయపు స్థితి వారి ముఖంలో కనిపిస్తుంది. అందరి హృదయాలలో ఎవరున్నారు? ఏమంటారు? నా బాబా. బాబా ఏమంటారు? నా పిల్లలు. అందరూ బాబాకు ప్రియమైనవారు, గారాల

పిల్లలే కదా! కదా? చేతులెత్తండి. చూడండి, బాబా చూస్తున్నారు, మీకు కనిపించదు కానీ బాబా అంటారు, ఒక్కసారి స్టేజీమీదకు వచ్చి చూడండి, ఎంతటి ప్రియమైనవారు! ఎంతటి గారాల పిల్లలు! చూసారా? రండి (బాప్‌దాదా దాదీ జానకిగారిని పిలుస్తున్నారు) రావచ్చు. లేచి నిల్చుని చూడండి.(వండర్‌ఫుల్ బాబా, వాహ్ బాబా వాహ్, బాబా చాలా మంచి సభ ఇది) పిల్లలు ప్రతి ఒక్కరూ గారాల పిల్లలు.

**సేవ టర్న్ ఇండోర్ వారిది, 7 వేలమంది వచ్చారు, అందులో హాస్టల్ కుమారీలు 150 మంది ఉన్నారు:-** అందరూ సేవకు ఎవరెడీగా ఉన్నారు. ప్రతి జోన్‌వారు సమయానికి తమ పాత్రను మంచిగా నిర్వహించడాన్ని బాబా చూసారు. మీరంతా కూడా ప్రతి జోన్ యొక్క సేవతో సంతుష్టంగా ఉన్నారు కదా? చేతులెత్తండి.

**500 మంది డబుల్ విదేశీయులు 55 దేశాల నుండి వచ్చారు:-** డబుల్ విదేశీయులు ఎక్కువ మంది వచ్చారు. డబుల్ విదేశీయులందరూ చేతులెత్తండి. భారతదేశంలో కూడా మంచివారు నిమిత్తంగా ఉన్నారు. డబుల్ విదేశీయులు, విదేశీయులు పురుషార్థం చెయ్యడంలో మంచిగా ఉన్నారు. పురుషార్థంలో ముందుకు వెళ్తున్నారు. ఇండియావారు లేరని కాదు. పిల్లలు ప్రతి ఒక్కరూ ఇండియన్ అయినా, విదేశీయుడైనా పిల్లలంతా పురుషార్థంలో మంచిగా మునిగి ఉన్నారు. ముందు నంబరు తీసుకోవాలని పిల్లలందరి మనసులలో ఉంది. బాప్‌దాదా కూడా పిల్లల పురుషార్థం చూసి సంతోషిస్తున్నారు. విదేశీయులైనా, దేశీయులైనా, అందరికీ బాబాపై, దాదాపై అంటే బాప్‌దాదాపై హృదయపూర్వక ప్రేమ ఉంది. బాగుంది. బాప్‌దాదాకు కూడా దేశవిదేశాలలోని పిల్లలందరిపై హృదయపూర్వక ప్రేమ ఉంది. నంబరు ఏదైనా కానీ బాబా ప్రేమ చివరి సంతానంపై కూడా ఎక్కువగా ఉంటుంది ఎందుకంటే ప్రతి ఒక్కరూ స్మృతిలో కూర్చుంటే ఎవరి స్మృతిలో కూర్చుంటారు? బాబా స్మృతిలో కూర్చుంటారు. ఏ పిల్లలైతే ఒక్క బాబా స్మృతిలో కూర్చుంటారో, బాబా కూడా దేశీయులు కావచ్చు, విదేశీయులు కావచ్చు అందరికీ ప్రియులు. బాబా హృదయంలో ఎవరున్నారు? పిల్లలు ప్రతి ఒక్కరూ హృదయపు ముద్దు బిడ్డలు.

బాబాకు పిల్లలందరిపై, దేశీయులైనా, విదేశీయులైనా, పిల్లలందరిపై హృదయపూర్వక ప్రేమ ఉంది. పిల్లలు ప్రతి ఒక్కరికీ కూడా బాబాపై ప్రేమ ఉండటాన్ని బాబా చూసారు, అందుకే నడుస్తున్నారు. ఒకవేళ బాబాతో కనెక్షన్ లేకపోతే శక్తి ఎక్కడి నుండి తీసుకుంటారు? బాబా నుండే శక్తి తీసుకుని నడుస్తున్నారు కదా. పిల్లలకు బాబాపై ప్రేమ బాగుంది. బాబా ప్రేమ పిల్లలందరిపై ఉంది. దేశంలో ఉన్నా, విదేశాలలో ఉన్నాకానీ పిల్లలు ప్రతి ఒక్కరూ బాబాకు ప్రియమైనవారు. ఎవరైనా కానీ, బాబా ప్రేమ నడిపిస్తుంది. బాబాను అసలు గుర్తు చెయ్యకపోతే శక్తి ఎక్కడి నుండి లభిస్తుంది! ప్రతి ఒక్కరి సంబంధం బాబాతో ఉంది. మాకు బాబాపై ప్రేమ లేదు అనేవారు చేతులెత్తండి. మేము మా పురుషార్థంతో నడుస్తున్నాము అనేవారు చేతులెత్తండి. పురుషార్థం ఎంత చేసినా కానీ, మేము మా పురుషార్థంతో నడుస్తున్నాము అనే వారు చేతులెత్తండి. (ఎవ్వరూ లేరు)

**మోహిని అక్కయ్య:-** సదా బాబా తోడు ఉంది. పిల్లలందరికీ ఈ తోడు ఉంది. సదా బాబా తోడుగా ఉన్నారు అని అనుభవం అవుతుందా? పిల్లలు ప్రతి ఒక్కరికీ బాబా సదా తోడుగా ఉంటారు, బాబా ఒక్కరైనప్పటికీ అందరికీ తోడుగా నిలవగలరు. మీరే చూడండి, ఇంతమంది కూర్చున్నారు, అందరికీ తోడుగా ఎవరున్నారు? బాబా తోడు ఉంది కదా! కనుక బాబాను తోడుగా పెట్టుకోండి, ఒక్కొక్కరికీ బాబా తోడుగా ఉన్నారు, తోడుగా ఉంటారు. బాబా అందరితోటి ఉన్నారు.

**మోహిని అక్కయ్య, న్యూయార్క్:-** ఏ పాత్ర అయితే వహిస్తున్నారో మంచిగా వహిస్తున్నారు (బాబా ఇక్కడి వరకు తీసుకువచ్చారు, ఇందుకు చాలా చాలా ధన్యవాదాలు). ఎక్కడున్నా కానీ పిల్లలందరి ప్రియస్మృతులు బాబాకు చేరుకుంటాయి. ఎవ్వరూ దూరంగా లేరు, హృదయంలో ఉన్నారు. అందరికన్నా దగ్గరగా ఉన్నారు. (దూరంగా ఉన్నట్లుగా అనిపించదు) దూరంగా లేరు కూడా.

అందరూ బాబా హృదయంలో ఇమిడి ఉన్నారు. అందరూ హృదయంలో ఉన్నారు కదా? హృదయాన్ని వరించిన వారు(దిల్‌వర్) ఎవరు? బాప్‌దాదాయే దిల్‌వర్ కదా. పిల్లల హృదయం కూడా బాబా దగ్గరే ఉంది. బాబా తోడు లేనిదే ఎవ్వరూ లేనే లేరు. తోడుగా ఉన్నారు, తోడుగా ఉంటారు. ఎప్పుడూ సదా బాబా తోడున్నారు అన్న అనుభవంలో ఉంటున్నారు కదా! చేతులెత్తండి.

**(రమేష్ అన్నయ్య పూణెలోని జగదాంబ భవన మ్యాప్‌ను బాప్‌దాదాకు చూపించారు)** ఎంత పెంచాలనుకుంటారో అంత పెంచండి, జగదాంబ కావచ్చు, ఏ కార్యానికి ఏ పిల్లలు నిమిత్తమైనా కానీ, ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్ళవచ్చు, ముందుకు వెళ్తున్నారు. పిల్లలు ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్తున్నందుకు బాప్‌దాదాకు సంతోషంగా ఉంది. ఎంత శక్తి ఉందో అందుకు తగ్గట్లుగా పాత్రను మంచిగా నిర్వహిస్తున్నారు. పిల్లలు ప్రతి ఒక్కరిలో ఉల్లాస - ఉత్సాహాలు మంచిగా ఉన్నాయి. పిల్లలందరూ తమ పురుషార్థంలో మునిగి ఉన్నారు, ఉంటారు - ఇందుకు బాప్‌దాదాకు సంతోషంగా ఉంది.

పిల్లలందరూ పురుషార్థం మంచిగా చేస్తూ ముందుకు వెళ్తున్నారు, ఇది చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఏది ఏమైనా కానీ మీ పురుషార్థం మీతోటే ఉంటుంది, పూర్తి పరివారం కూడా మీతో ఉంది, ఒంటరిగా లేరు. తోడుగా ఉన్నారు, తోడుగా ఉంటారు. అందరి హృదయాలలో ఒక్క బాబా స్మృతియే ఉంది.

**(బృజ్ మోహన్ అన్నయ్య ఢిల్లీ - ఇండియా గేట్ ప్రోగ్రామును వినిపించారు, నవంబరు 8నాడు అక్కడ పెద్ద కార్యక్రమాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగింది, అక్కడకు ఇద్దరు దాదీలు వస్తున్నారు, అందులో విశేషంగా ఏమి చెయ్యమంటారు?)** విశేషంగా చెయ్యడము బాబాను ప్రత్యక్షం చెయ్యడమే. బాబాను ప్రత్యక్షం చెయ్యడమంటే అన్నీ చేస్తూ కూడా సర్వ సంబంధాలు ఒక్క బాబాతో ఉంచడము. బాబాతో సంబంధాన్ని జోడించే ఆధారము చాలా బాగుంది. ప్రత్యేకంగా సంగఠిత కార్యక్రమాన్ని పెట్టండి. ఇది ఢిల్లీ ప్రోగ్రాము అని ఎవ్వరూ అనుకోకూడదు. బాబా అందరివాడు, ఇది అందరి ప్రోగ్రాము. కొందరు దగ్గరగా ఉండచ్చు, కొందరు దూరంగా ఉండచ్చు, కానీ ఇది అందరిదీ. ఈ ఉల్లాస-ఉత్సాహాలే ఉన్నాయి, దీనినే పెంచాలి. ఎక్కడ ప్రోగ్రాము జరిగినా కానీ మాది అనిపించాలి. ఒక్కటే పరివారము. అందరికీ ఒక్క బాబా. ఒక్కరు, అనేకులు కనిపిస్తున్నా కానీ అందరూ ఒక్కరివారే. ఇదే ఇక్కడి విశేషత, ముక్కలు ముక్కలు కాదు.

**(డా.బనారస్ అన్నయ్య మెడికల్ వింగ్ సేవల పుస్తకాన్ని చూపించారు)** మంచిది, అందరూ తయారు చేస్తున్నారు, బాబా సంతోషిస్తున్నారు. కేవలం అందరూ కలిసి నడుస్తున్నారు మరియు నడుస్తూ ఉంటారు.

**భూపాల్ అన్నయ్య ఉదయ్‌పూర్ ఇంటి గురించి అడిగారు:-** ఏ కార్యం జరుగుతున్నా అందులో అందరి సహకారం ఉంటుంది. ఒక్కరిది కాదు, బ్రహ్మాకుమారీలది, కుమారులు అందులోనే వచ్చేసారు. (ఉదయ్‌పూర్‌లో అందరి రాకపోకలు జరుగుతాయి) రాకపోకలైతే ఉండనే ఉంటాయి, పరివారం కదా.

**ఓం ప్రకాశ్ అన్నయ్య, ఇండోర్:-** ఆరోగ్యం బాగుందా! (మొదటిసారి అనారోగ్యం వచ్చింది) అందరి సహకారంతో, బాబా తోడుతో ముందుకు వెళ్తూ ఉండండి. మంచిగా నడుస్తున్నారు, ముందుకు వెళ్తూ ఉంటారు. ఆరోగ్యం కొంచెం ఢీలాగా ఉన్నప్పటికీ మంచిగా అయిపోతారు. మంచిది. జాగ్రత్తగా నడుచుకుంటూ ఉండండి.

**కమలేశ్ అక్కయ్య, కటక్:-** బాగున్నారా! మంచిది. (మీ ఆశీర్వాదాలతో బాగున్నాను) ఆశీర్వాదాలైతే ఎప్పటికీ ఉంటాయి.

ఆరోగ్యం కొంచెం ఢీలాగా ఉన్నాకానీ, ఇది కలియుగపు సమయము, ఇందులో ఇవన్నీ ఎలాగూ వస్తాయి కానీ అన్నీ వచ్చినా కానీ బాబా స్మృతితో ఉరి నుండి ముల్లులా అయిపోతుంది. పరిస్థితులు ఉరి సమానమైన రూపంలో వచ్చినా కానీ బాబా స్మృతితో ముల్లులా అయిపోవాలి. అచ్ఛా.

## " డ్రామాలో ఈ సంగమ మిలనము చాలా-చాలా అమూల్యమైనది మరియు అతీతమైనది ప్రియమైనది, భాగ్యశాలి పిల్లలకు మాత్రమే అకస్మాత్తుగా లభించే లాటరీ ఇది "

ఈ రోజు ప్రేమికులైన పిల్లలందరూ తమ ప్రియుడైన బాబాతో మిలనం జరుపుకోవడానికి వచ్చారు. బాప్‌దాదా కూడా నలువైపుల ఉన్న పిల్లలందరినీ చూసి వాహ్ అంటూ సంతోషిస్తున్నారు, నా నయనాలలో పిల్లలు ప్రతి ఒక్కరూ ఇమిడి ఉన్నారు ఎందుకంటే ప్రతి ఒక్కరిలో ఏదో ఒక విశేషత ఉంది, ఆ విశేషత వలనే పిల్లలు మరియు తండ్రి మిలనం జరుగుతుంది. ఎక్కడి నుండి వచ్చినాకానీ అందరూ తండ్రికి గారాల పిల్లలే. ప్రతి ఒక్కరూ ఎంతో ప్రేమగా వాహ్ బాబా వాహ్ అంటూ మిలనం జరుపుకుంటున్నారు, పిల్లలందరూ, ముందు కూర్చున్నా లేక వెనుక కూర్చున్నా కానీ, ప్రత్యేకంగా వెనుక కూర్చున్నవారు చేతులెత్తండి. తండ్రి మరియు పిల్లల మిలనపు సంతోషం ప్రతి ఒక్కరి ముఖంలో ఎంతగానో కనిపిస్తుంది. ప్రతి ఒక్కరి మనసు నుండి వాహ్ బాబా వాహ్ అనే వెలువడుతుంది. మీరు ఈ మిలనమును, సాకారంలో సమ్ముఖంలో ఎదురుగా కలుసుకునే అవకాశం ఇచ్చారు, పిల్లలందరూ సమ్ముఖంలో కలుసుకునే సువర్ణావకాశాన్ని తీసుకుంటున్నారు. బాబా కూడా పిల్లలను కలుసుకునే అవకాశాన్ని చూసి ఎంతో హర్షిస్తున్నారు. ఇంత పెద్ద సభను చూసి బాబా కూడా పదే పదే వాహ్ పిల్లలూ వాహ్ అంటున్నారు. ఈ మిలనము ఎంత మహనీయమైనది. ఎక్కడెక్కడినుండో పిల్లలు మిలనమును జరుపుకోవడానికి వచ్చారు. తండ్రి మరియు పిల్లల ఈ మిలనము ఎంత ప్రియమైనది మరియు అతీతమైనది. పిల్లలు ప్రతి ఒక్కరి నయనాలలో తండ్రి మరియు పిల్లల మిలనపు ఆనందం ఇమిడి ఉంది. ఈ పూర్తి సభలోని పిల్లలందరూ వాహ్ బాబా వాహ్ అంటూ పాటను పాడుతున్నారు. బాబా కూడా వాహ్ నా పిల్లలూ వాహ్ అన్న పాటనే పాడుతున్నారు! తండ్రి మరియు పిల్లల ఈ మిలనము డ్రామాలో ఎంత ప్రియమైనది. పిల్లలు ప్రతి ఒక్కరి హృదయం నుండి వాహ్ బాబా వాహ్, వాహ్ మీ ప్రేమ, వాహ్ మీ నయనాల మిలనము అన్న పాట వెలువడుతుంది. ఈ మిలనము సదా హృదయంలో ముద్రపడిపోయింది. ఎప్పుడు కావాలంటే అప్పుడు ఈ దృశ్యాన్ని ఇమర్జ్ చేసుకుంటే ఎంత సుఖం ఫీల్ అవుతుంది! వాహ్ బాబా మీ ఆత్మిక దృష్టి అని మనసు నుండి పాటను పాడుతున్నారు. పిల్లలు ప్రతి ఒక్కరూ చూసి ఎంతో హర్షిస్తున్నారు. ఇటువంటి మిలనాన్ని బాబా ఎదురుగా ఉండి వాహ్ పిల్లలూ వాహ్ అంటూ జరుపుకుంటున్నారు. ప్రతి ఒక్కరి నయనాలు ఈ మిలనంలో ఎంత సంతోషంగా ఉన్నాయంటే ఈ సాకార ప్రపంచంలో సాకార రూపంలో తండ్రి మరియు పిల్లల ఈ మిలనము అద్భుతమైనదని అందరూ భావిస్తున్నారు. ప్రతి ఒక్కరి హృదయం వాహ్ బాబా వాహ్ అంటుంది. ఈ విధంగా బాబా మిలనం అవుతుందని మేము అస్సలు అనుకోలేదు, ఈ మిలనమైతే చాలా-చాలా-చాలా ప్రియమైనది. ఇటువంటి మిలనము సాధ్యపడుతుందని కలలో కూడా అనుకోలేదు. తండ్రి మరియు పిల్లల ఈ మిలనములో, పిల్లలు తండ్రిని చూసి ప్రసన్నమయ్యారు, వాహ్ బాబా వాహ్! అలాగే బాబా కూడా పిల్లలు ఒక్కొక్కరినీ చూసి ఎంతగానో సంతోషిస్తున్నారు, వాహ్!వాహ్!వాహ్! అన్న పాటే బాబా పాడుతున్నారు. ప్రతి ఒక్కరి సంతోషపు అల వారి ముఖంలో ప్రకాశిస్తుంది. అందరి నోటి నుండి వాహ్ బాబా వాహ్ అన్న మాటే వస్తుంది. ఈరోజు మీరు మిలనపు స్వరూపాన్ని అనుభవం చేయించారు. ప్రతి ఒక్కరి హృదయం నుండి, పూర్తి హాల్‌నుండి వాహ్ మధురమైన బాబా వాహ్ అని వెలువడుతుంది. ఇటువంటి మిలనాన్ని చూస్తుంటే అందరూ ఈ మిలనపు నషాలో మునిగిపోయినట్లుగా కనిపిస్తుంది. అందరినుండి ఒకే మాట వాహ్ బాబా వాహ్! అందరి మనసులు ఒకే మాటను అంటున్నాయి, పూర్తి సభలోని వారి హృదయాల నుండి వచ్చే పాట చాలా మధురంగా ఉంది. ఈ పాట ఎంత ప్రియంగా ఉంది. సాకార రూపంలో ఈ మిలనము చాలా అమూల్యమైనది. డ్రామాలో సంగమయుగపు ఈ మిలనము ఎంతటి ప్రియమైనది మరియు అతీతమైనది. ప్రతి ఒక్కరి హృదయాలలో నా బాబా, నా బాబా, నా బాబా మాత్రమే ఉంది. ఇక్కడకు, ముందుకు వచ్చి చూస్తే అందరి మస్తకాలు మెరుస్తున్నాయి. లైట్ పడుతుంది ఎందుకంటే బాబా మరియు పిల్లల మిలనము సాకారంలో ఇంత సమీపంగా ఉండటాన్ని చూసి అందరూ తమను తాము చాలా అదృష్టవంతులుగా భావిస్తున్నారు. పిల్లలు తండ్రితో ఉన్నప్పటికీ తమ తోటివారిని కలుసుకునే అవకాశం చూసి అకస్మాత్తుగా లభించిన లాటరీలా భావిస్తున్నారు. సంగమయుగంలో తండ్రి మరియు పిల్లల మిలనానికి ఈ మిలనము ఉదాహరణ, అది కూడా సాకార రూపంలో మిలనము, ఇదైతే ఎవ్వరూ కలలో కూడా ఊహించలేదు, కానీ ఇప్పుడు అందరి మనసులలో ఈ మిలనము ఎల్లప్పటికీ ఇమిడి ఉంటుంది. అందరి హృదయాలలో ఏముంది! ఇది డైరెక్టుగా తండ్రి మరియు పిల్లల మిలనము, ఇది ఎంత గొప్ప విషయమో ఆలోచించండి. అందరూ ఈ రోజు కోసమే ఎదురు చూస్తూ ఉంటారు. ఈ విధంగా సాకార రూపంలో

మిలనము అన్నది చాలా పెద్ద అమూల్యమైన మిలనము. కనుక ఈ మిలనాన్ని ఎలా జరుపుకోవాలంటే తర్వాత ఈ మిలనపు స్వరూపం నుండి హృదయంలో పదే పదే బాబా కనిపించాలి, ఇప్పుడు కూడా మిలనం చేసుకుంటున్నామన్న అనుభవం కలగాలి. తండ్రి మరియు పిల్లల మిలనము ఎంతటి ప్రియమైనది మరియు ఎంత సంతోషాన్ని ఇస్తుంది. బాబా నా వారు, నన్ను కలిసారు.

మరి ఈరోజు అందరి మనసులలో తండ్రి మరియు పిల్లల అవ్యక్త మిలనము ఎలా ఉంటుంది, ఆ అనుభవం పిల్లలందరికీ బాప్‌దాదా అనుభవం చేయిస్తున్నారు. అందరూ ఈ మిలనమును జరుపుకున్నారా! సాధారణ విషయం కాదు. ఈ మిలనపు భాగ్యాన్ని తీసుకోవడం, ఇది అందరికీ లభిస్తుంది. కానీ లభించిన భాగ్యాన్ని అనుభవంలోకి తీసుకురావడం, ఈ అనుభవాలు చాలా ఉన్నాకానీ రియల్‌గా అనుభవం చేసుకోవడం ఇది భాగ్యపు విషయము. ఈరోజు బాప్‌దాదా ఇటువంటి పిల్లల భాగ్యాన్ని చూస్తున్నారు. పిల్లలు ఏ విధంగా మనసుతో మిలనాన్ని జరుపుకుంటున్నారో చూస్తున్నారు. ఒకప్పుడు పాటలు పాడుతూ గుర్తు చేసుకునేవారు, ఇప్పుడు పాటలేమిటి, మిలనమే చేసుకుంటున్నారు. ఇది కూడా ప్రతి ఒక్కరి భాగ్యము, ఇక్కడ సాకారంలో ప్రాప్తి చేసుకునే భాగ్యాన్ని పొందడం కూడా భాగ్యమే. ఇటువంటి భాగ్యాన్ని భాగ్యశాలురే పొందగలరు.

పిల్లలు సాకారంలో మిలనాన్ని జరుపుకునే అనుభవం చేసుకుంటున్నారు కనుక బాప్‌దాదా ఈనాటి మిలనాన్ని చూసి చాలా సంతోషిస్తున్నారు. అందరి హృదయాలలో ఎవరు నిండి ఉన్నారు? బాబా. నా బాబా, ప్రియమైన బాబా. బాబా హృదయంలో అయితే రాత్రి పగలు పిల్లలే పిల్లలుంటారు ఎందుకంటే అందరి హృదయాలు స్మృతి చేసేది బాబానే. మిలనము కూడా బాబాదే. బాబా ఎంత భోలా భండారీ కదా, స్మృతి చేయగానే ప్రాప్తి ఇచ్చేస్తారు. అంతే కదా! బాబాతో మిలనం జరుగుతుంది అని భావించేవారు చేతులెత్తండి. బాబా అయితే పిల్లల ముఖాన్ని చూసి సంతోషిస్తున్నారు. విడిపోయి ఎంత కాలమయింది! మరి ఇప్పుడు మిలనం జరుగుతుంటే ఈ మిలనపు తపనలో ఎంతగా నిమగ్నమైపోయి ఉంటారు! బాప్‌దాదా కూడా పిల్లల మిలనాన్ని చూసి సంతోషిస్తున్నారు. తప్పిపోయినవారు తిరిగి కలిస్తే ఎంత సంతోషంగా ఉంటుంది, ఇక్కడ కూడా బహుకాలం నుండి విడిపోయి ఉన్నారు, ఇప్పుడు మిలనం కూడా జరిగింది. జరిగింది కదా! చేతులెత్తండి. వాహ్! ఈ దృశ్యం బాబాకు చాలా నచ్చుతుంది. వెనుక ఉన్నవారు కూడా చేతులెత్తుతున్నారు. ప్రతి ఒక్కరి మనసులోని ఆనందం వారి వారి ముఖాలలో కనిపిస్తుంది.

**సేవ టర్న్ ఢిల్లీ మరియు ఆగ్రా వారిది:-** (14వేల మంది ఢిల్లీ మరియు ఆగ్రానుండి వచ్చారు, మొత్తం సభలో 24 వేల మంది సోదరీసోదరులు ఉన్నారు) మంచిది, చూసాము. వారిలో కూడా మాతలు ఎక్కువమంది ఉన్నారు. బాబా యొక్క ఈ శక్తి సైన్యం ఎంత శక్తివంతమైనది! ఇది బాబా చూస్తున్నారు. పాండవులు కూడా తక్కువేమీ కాదు. పాండవులు అందరికీ ఉల్లాస ఉత్సాహాలనిచ్చి ముందుకు నడిపించేవారు. ఒకవేళ మాతల భర్త జ్ఞానంలోకి రాకపోతే పాపం మాతలు ఉండిపోవలసి వస్తుంది. కొంతమంది ఎంత బంధనమున్నా కానీ వారు ఆలోచించే పద్ధతులను చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తారు. ఈ ఫలానా మాత ఇంత బంధనమున్నా కానీ ఎలా వచ్చింది అని కథ వింటే బాప్‌దాదా కూడా ఆ కథలను విని వాహ్ మాతలు వాహ్ అంటారు. ఇంకెవ్వరి ఆలోచనకు రానంత విధంగా ఉపాయాలను ఆలోచిస్తారు. అందుకే సంగమయుగంలో మాతలు ఎంత ధైర్యవంతులు వచ్చారంటే ఏమవుతుందోనన్న భయమే లేదు..., దెబ్బలు కూడా తింటారు కానీ బాబా లభించారు అంటే అన్నీ లభించినట్లే. మంచిది, చూడండి, షుమారుగా మాతలు ఎంతమంది ఉంటారు? సభలో చూస్తే మూడొంతులు మాతలే ఉన్నారు. వారు చాలా దప్పికతో ఉండేవారు, దప్పికతో ఉన్నవారికి మంచినీరు లభిస్తే అది వారికెలా అనిపిస్తుంది? అమృతం. బాప్‌దాదా పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. ఇటువంటి కథే కొంతమంది అన్నయ్యలకు కూడా ఉంటుంది, ఎందుకంటే ఇది ఏమిటి అని వారికి తెలియదు కదా! బాప్‌దాదా ఇటువంటి పిల్లలను చూసి చాలా సంతోషిస్తున్నారు, వాహ్ నా ధైర్యవంతులైన పిల్లలూ వాహ్!

**డబల్ విదేశీయులు 50 దేశాల నుండి 500 మంది వచ్చారు.** బాగుంది, అందరూ ధైర్యాన్ని ఉంచారు. ధైర్యానికి బాబా తప్పకుండా సహాయం చేస్తారు. ఈ గ్రూపులో వచ్చిన డబల్ విదేశీయులు లేచి నిల్చోండి. మంచిది. ఎంత సంతోషంగా ఉన్నారు! నిల్చుని ఉన్నారు, అలసిపోయి కూడా ఉన్నారు కానీ సంతోషంగా ఉన్నారు. అచ్ఛా.

అందరికీ ప్రియస్మృతులైతే లభిస్తాయి కానీ విదేశీయులకు ప్రత్యేకంగా ఈరోజు ప్రియస్మృతులను ఇస్తున్నాము. ఇండియాలోని వారి బంధనాలు కూడా ఎలా ఉంటాయంటే అటువంటివి విదేశీయులకు ఉండవు. బాబా వారి చతురతను చూసి, ఏ విధంగా బంధనాన్ని తొలగించుకున్నారు, ఏ విధంగా లాభాన్ని పొందారు, ఈ కథలు విని బాబా కూడా

ఆనందిస్తారు. మరి అందరూ సంతోషంగా ఉన్నారా! అందరూ రెండ్రెండు చేతులెత్తండి. చూడండి, దాదీ(దాదీ జానకిగారిని) ఎంత బాగుందో! ఇక్కడ స్టేజి మీద నుండి ఇంకా చాలా బాగా అనిపిస్తుంది. మరి అందరూ జ్ఞాన సంబంధంతో సంతోషంగా ఉన్నారా, ప్రేమ సంబంధంతో కాదు, జ్ఞాన సంబంధంతో అందరూ సంతోషంగా ఉన్నారా? అచ్ఛా.

**దాదీ జానకిగారు బాప్‌దాదాను కలుస్తున్నారు:-** భాగ్యంలో ఇంతటి ఆయుష్షు ఉన్నప్పటికీ యువకులే. (దాదీగారి వయసు 100 పూర్తయింది) (దాదీగారు ఇలా అన్నారు, పాపం శరీరం కానీ శక్తి బాబాది, బాబా నడిపిస్తున్నారు, ఇప్పుడు బాబాకు ప్రాక్టికల్ ఋజువును ఇవ్వాలి, వచ్చారు ఇది కూడా చాలా సంతోషం) బాబా అర్థం చేసుకుంటారు కదా! బాబా మీ ద్వారా చేయిస్తున్నారు. ఎటువంటి స్థితిలో ఉన్నప్పటికీ మీరు నిమిత్తులు. (ఎల్లుండి హంస లండన్‌కు తీసుకువెళ్తుంది)

**మోహిని అక్కయ్యతో:-** సదా సంతోషంగా ఉంటారు కదా. ఈ సంతోషం వీరికి సేవ చేస్తుంది. ఎంత జరిగినా కానీ ముఖంపై కనిపించదు. సంతోషంగా నడిపిస్తూ ఉంటారు. అందరూ నడిపిస్తున్నారు, అందరి వయస్సు ఇప్పుడెంత ఉంది? (మోహిని అక్కయ్యగారి 75వ జన్మదినం) ఉన్న అక్కయ్యలందరూ, అన్నయ్యలు కూడా ఉన్నారు, ఇప్పుడు అక్కయ్యల ప్రస్తావన జరుగుతుంది కదా. అన్నయ్యలు గుప్తంగా ఉన్నారు. సేవ కారణంగా అక్కయ్యలకు పేరు వస్తుంది, అన్నయ్యలైతే ఉండనే ఉన్నారు, అన్నయ్యలు లేకుండా ఏ పనీ జరగదు. చూడండి, సోదరులు కూడా తక్కువేమీ కాదు, సోదరీలు కూడా తక్కువేమీ కాదు. బ్రాహ్మణ పరివారంలో మాతలు, అన్నయ్యలు అందరూ ఎంతో ఉపయోగపడేవారే.

(మోహిని అక్కయ్యకు బాప్‌దాదా పుట్టినరోజు బహుమతిని ఇచ్చారు) సరేనా. మిమ్మల్ని మీరు నడిపిస్తున్నారు.

**త్రిమూర్తి అన్నయ్యలు:-** అన్నయ్యలు కూడా వచ్చారు వాహ్! బాగా పని చేసే మంచి మంచి మాతలు కూడా ఉన్నారు. బయటి పని కాదు, బ్రాహ్మణుల సేవలో చాలా మంచిగా చేస్తారు. (ఇండియా గేట్ మరియు ఎర్రకోటలో జరిగిన ప్రోగ్రాము యొక్క ఆల్బమ్‌ను బాప్‌దాదాకు చూపించారు)

(నూతన సంవత్సరం 2016 ఆగమన సంతోషంలో క్రొవ్వొత్తులు వెలిగించారు, కేక్ కట్ చేసారు, బాప్‌దాదా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు)

జానకి దాదీ ఇలా అన్నారు - నేను ఏ విధమైన సంకల్పాన్నీ నడిపించను. బాబా నడిపిస్తున్నారు. శరీరం ఎలా ఉన్నాకానీ అద్భుతమేమిటంటే అడుగు-అడుగులో మనసు నుండి నా బాబా అనే వస్తుంది. ఎలా అయితే ఈరోజు శక్తి వచ్చింది, మురళి వినిపించాము. ఈరోజు బాబా వచ్చారు, సంతోషంగా ఉంది. ఇక్కడ ఇంత సమయం కూర్చున్నానంటే ఇదంతా బాబా చేసిన అద్భుతమే. రేపు కూడా మురళి చెప్పాలని అనుకుంటున్నాను. మరి ఇదంతా బాబా ప్రతి అడుగులో ఇస్తున్న సహాయమే. నన్ను ప్రయాణం చేయించడానికి ఈ హంస నిమిత్తము. బాబా వస్తే చాలా సంతోషమేసింది. ఇప్పుడైతే కొత్త సంవత్సరంలో నిమిత్తమై ఉన్న బాబా పిల్లలందరూ ప్రతి ఒక్కరూ తమ తమ కార్యాలను ఎంతో మంచిగా చేస్తారని ఆశిస్తున్నాను.

(బాబా, వెళ్ళడానికి ఒప్పుకున్నట్లేనా) ఒప్పుకున్నాము. అడిగే తయారు చేసుకుని ఉంటారు, టికెట్ కూడా వచ్చేసింది. అవసరం అయినప్పుడల్లా వెళ్ళవచ్చు. ఇప్పుడు వీరే హెడ్ కదా, ఏమి చెయ్యాలి అని వీరే నిర్ణయిస్తారు.

**నూతన సంవత్సర ఆగమనం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు:-** బాబా ఆజ్ఞ అనుసారంగా వెళ్తున్నారు, ముందుకు, ఇంకా ముందుకు వెళ్తారు. విజయమైతే నిశ్చితమై ఉంది. విజయదాత మన తోడుగా ఉన్నారు, అలాంటప్పుడు విజయం ఇంకెక్కడికి వెళ్తుంది!

అందరికీ బాబా స్మృతి అయితే అడుగు అడుగులో ఉండనే ఉంటుంది. బాబా మనకిచ్చిన నిమిత్తమైన వారు ఎవరు? అది కూడా అందరికీ తెలుసు. బాబా ఎవర్ని అయితే నిమిత్తం చేసారో, అందరూ వారికి తోడుగా నిలుస్తారు, మరి అడుగు అడుగులో అందరూ తోడును ఇవ్వాలి. ఈరోజు నుండి కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. నూతన సంవత్సరం మొదలవుతుంది అంటే అందులో నవీనతను తేవాలన్న ఆలోచన తప్పక ఉంటుంది. ప్రారంభమయ్యే ఈ క్రొత్త సంవత్సరంలో ఏదో ఒక నవీనతను తీసుకురావాలి. ఇందుకోసం ఎవరికైనా ఏమైనా ఆలోచనలు ఉంటే, కొత్తగా ఉండాలి అనుకుంటే వ్రాసి పంపించండి. చెప్పాల్సిన అవసరం లేదు. నవీనత గురించి ఏమైనా ఆలోచనలు ఉంటే వ్రాసి పంపండి అప్పుడు సమయం వృథా అవ్వదు. మీ సంకల్పం ఉపయోగబడితే మంచిదే కదా అందుకే మీ సంకల్పాన్ని సారంలో, చిన్నగా వ్రాసి పంపించండి. అచ్ఛా. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.